

నేటి దినపత్రిక

# సూర్య

బుధవారం
10 జనవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల




జనసందోహంతో నిండిన దర్శిలోని జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన ప్రాంగణం





## రాజకీయ పోటీ..

# గరికపాటి!!

నూతనోత్సాహంతో రాజకీయ ఆరంగేట్రం

ఒక్క ఈవెంట్‌తో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు

కార్పొరేట్ స్టైల్‌లో రాజకీయ భవిష్యత్తుకు బాటలు

అంగరంగ వైభవంగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

6,7 లో...

# సీఎం జగన్ దిగి రావాలి?!

**ఉద్యోగుల ఆర్తనాదాలు చెవికెక్కవా**

**అప్పటి హామీలు ఇప్పుడు గుర్తులేవా**

**జగన్ సర్కార్‌పై ఉద్యోగులు తిరుగుబాటు**

**రోడ్డెక్కుతున్న వివిధ శాఖల ఉద్యోగులు**

**సమ్మె బాటలో అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు**

**అదేబాటలో 108, 104 ఉద్యోగులు, ఈనెల 22వ వరకు డెడ్ లైన్**

**'ఎస్మా' ప్రయోగంపై జగన్‌పై భగ్గుమన్న విపక్షాలు, ప్రజా, కార్మిక సంఘాలు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జగన్ సర్కార్‌పై ఉద్యోగుల తిరుగుబాటు ఆగడం లేదు. రోజురోజుకు వైసిపీ ప్రభుత్వ తీరుపై ఉద్యోగులు కన్నెర్ర చేస్తున్నారు. ఇప్పుటికే అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లారు. అదే బాటలో 108, 104 ఉద్యోగులు కూడా సమ్మె బాట పట్టనున్నారు. ఈనెల 22వ తేదీ వరకు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు. గత నెల రోజుల నుండి సమ్మెబాట పట్టి రోడ్డెక్కి నినదిస్తున్నా, ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు. జగన్ సర్కార్ తీరులో మార్పు రాలేదు. పలు దఫలాలు ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపినప్పటికీ ఫలించలేదు. దీంతో ఉద్యోగుల ఆందోళన ఉగ్రరూపం దాల్చుతోంది. దీనికి తోడు పుండు మీద కారం చల్లినట్లు ఉద్యోగులు తక్షణమే విధుల్లోకి చేరాలంటూ ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించింది. దీంతో విపక్షాలు, కార్మిక, ప్రజా సంఘాలు భగ్గుమన్నాయి. జగన్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. నియంతలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తున్నారు. న్యాయమైన డిమాండ్ల సాధనకై వివిధ రూపాల్లో ఉద్యోగులు నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో ఉద్యోగుల్లో చిర్రెత్తి పోతుంది. సమస్యలను పరిష్కరించపోతే వచ్చే ఎన్నికల్లో మా సత్తాను ఏంటో చూపిస్తామని ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు.

### 29వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తామన్న హామీ అమలు కోసం 29 రోజులుగా పోరాడుతుంటే ఎస్మా చట్టాన్ని ప్రయోగించటం దారుణమని

మిగతా 3లో







## అంతర్జాతీయ త్రో బాల్ క్రీడాకారుడికి జనసేన చేయూత



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వేదుళ్ళ పల్లి గ్రామానికి చెందిన కోట రాజేష్ దుబాయ్ లోని ఫిబ్రవరి 02వ తేదీన జరిగే అంతర్జాతీయ త్రోబాల్ జట్టుకి భారతదేశం తరుపున ఎంపికైనందున రాజేష్ స్వగృహం నందు అభినందించి ప్రోత్సహిస్తూ దాతల సహకారం తో జనసేన పార్టీ తరుపున 25,116/- ఆర్థిక సహాయం అందించి మరియు ఇలాంటి పేద క్రీడాకారుల ను ప్రోత్సహిస్తూ దాతలు ముందుకు రావాలని పిలుపుని చ్చారు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీ కుమారి. ఈ కార్యక్రమంలో కర్లపా లెం మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, సీనియర్ నాయకులు విష్ణుమొలకల చంద్రమోహన్, బాపట్ల యువ నాయకులు కారుమూరి అంజనేష్, జనసేన నాయకురాలు న్యాయవాది కత్తి నాగలక్ష్మి, కామిశెట్టి సాయిబాబు మరియు కొండపాటురి వీరాంజ నేయులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం స్థానిక రైలు పేట,చేనేత సహకార సంఘం భవనంలో చేనేత నాయకులు,కార్మికులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎ.పి. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ వ్యవసా యం తరువాత రెండవ పరిశ్రమగా గుర్తింపు పొందిన చేనేత రంగం నేడు సంక్షోభంలో కూరుకు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ స్వాతంత్ర్యం పోరాటంలో బ్రిటీష్ పాలకులను పారద్రోలేందుకు స్ఫూర్తినిచ్చిం దన్నా రు.చేనేత రక్షణ,కార్మికుల సంక్షేమం కోసం నిర్వహించే పోరాటాల్లో కార్మికులు బాగస్వాములు కావాలని బాలాజీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు,కొన్ని పాటి మోహనరావు,కార్మికులు ఎన్. జగన్మోహనరావు, కారంపూడి కోటేశ్వరరావు,డొకుపర్తి రామారావు బట్టు పెద్దిరాజులు,బాలకృష్ణ,కనకం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దయవల్లే రాజకీయాల్లో మహిళలు



రేపల్లె, మేజర్‌న్యూస్:రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన నేడు నాలాంటి ఎందరో మహిళలు రాజకీయాలలో రాణిస్తున్నారని 25 వార్డ్ కౌన్సిలర్ షేక్ అప్సాన జమీర్ అన్నారు. మంగళవారం స్థానిక సచివాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహనీయులు లేకపోతే నేడు మహిళలు గృహాలకే పరిమితం అయ్యే వారని ఆయన చూపిన మార్గం ఎంతో గొప్పదని అన్నారు అదేవిధంగా సామాజిక న్యాయం లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ప్రతి ఒక్కరిని పేదలను పెత్తందారులుగా తీర్చిదిద్దుతున్నారని ఇది గొప్ప వరం అన్నారు.23 వార్డ్ కౌన్సిలర్ తులసి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం అయ్యిందని గతంలో కులాలు మతాలు ఆధారం చేసుకుని సంక్షేమ పథకాలు అందించే వారని ప్రస్తుతం అలాంటిదేమీ లేకుండా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ అందరికి సామాజిక న్యాయం అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె కారణంగా పసిపిల్లల నోటు కాడ కూడు తీయలేము: సీడీపీఓ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఓ చేబ్రోలు శైలజ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు బాలామృతం పంపిణీకి సిద్ధం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు నిరవధిక దీక్ష చేస్తున్నందున ప్రభుత్వం అంగన్వాడీల పై ఏస్మా ప్రయోగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ అంగన్వాడి కార్యకర్తల స్థానాల్లో సచివాలయ సిబ్బంది ద్వారా బాలామృతం పంపిణీ నిర్వహిస్తామని శైలజ తెలిపారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే బాలామృతం చిన్నారుల ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు దివ్య ఔషధంగా పనిచేస్తోంది. పిల్లలు తీసుకునే ఆహారంలో కొన్ని ముఖ్యమైన పోషకాల లోపం ఉంటుంది. ఈ కారణంగా వారిలో పోషకాల లోపాన్ని నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా బాలా మృతం పంపిణీ చేస్తున్నారు. అంగ న్వాడీలు దీక్షలో ఉన్న కారణంగా సచి వాలయ ఉద్యోగుల ద్వారా పిల్లలకు బాలామృతం అందిస్తామని అవి అందకపతే వారి నోటి కాడ కూడు తీసేసినట్టే అని అన్నారు. వాటిలో కాల్షియం, విటన్ ఏ, బీ కాంప్లెక్స్‌లకు అదనంగా అయోడిన్ ఉప్పు కలిపిన గోధుమపిండి, శనగ పప్పు, నూనెలు, పంచదారతో పోషకా లను చేర్చి బాలామృతాన్ని తయారు చేస్తారు. సమగ్రశిశు అభివృద్ధి సేవా పథకం (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో ఏడునెలల నుంచి మూడేండ్లలోపు పిల్లలకు బాలా మృతాన్ని ఉచితంగా అందజేస్తారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకోసారి దీనిని పంపిణీ చేస్తున్నారు. బాలామృతం చిన్నారులకు ఎంతో విలువైన పౌష్టికాహారం. పిల్లల ఎదుగుదలతో పాటు మేధాశక్తి పెరుగుదలకు అవస రమైన పోషకాలు ఇందులో ఉన్నాయి. చిన్నారులకు ప్రస్తుతం అందిస్తున్న బాలామృతం స్థానంలోనే బాలామృతం ప్లస్‌ను కూడా అందిస్తున్నాం. 0-5 ఏండ్ల పిల్లల్లో ఆకలి మందగించడం, సన్నగి ల్లడం, కుంగి పోయినట్టు ఉండటం, మరుగు జ్జులుగా ఉండటం, తినగానే విసర్జన కావటం, అదేపనిగా విరేచనా లు కావటం, ఎత్తుకు తగ్గ బరువు, పొడవులో వ్యత్యాసం వంటి లక్షణాల ను గుర్తించి బాలామృతం ప్లస్ అందిస్తు న్నాం. అంగన్వాడీ కేంద్రాల్లో అందజే స్తున్న బాలామృతం, బాలామృతం ప్లస్ ను వృథా చేయొద్దు. ఇది వ్యాధి నిరోధ కశక్తిని పెంచుతుంది అని తెలియజేశారు.

## షేక్ ఫాతిమా జయంతికి నివాళులర్పించి, దీక్షలకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ ఇంచార్జ్ జెడి శీలం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహం ప్రాంగణంలో మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలుగా పేరుగాంచినటువంటి ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఉప్పరపాలెం రోడ్డు నందు జరుగుతున్నటువంటి అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలకు మద్దతుగా అంగన్వాడీల డిమాండ్ లు త్వరగా పరిగణలోకి తీసుకోవాలని నిరవధిక దీక్షకు సంఘీభావం తెలిపారు. బాపట్ల పురపాలక కార్యాలయం ముందు ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నిరవధిక దీక్షకు 7వ రోజు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీ అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండు రేణుక, గడ్డం ఇసాక్,శీలం సాగర్, మత్తయ్య, భాష, జార్జ్ పాల్, నలిని, శాంతి, గాంధీ, భక్కా రోశయ్య తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా 193వ జయంతి సభ



బాపట్లటౌన్,మేజర్‌న్యూస్: భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని గా సావిత్రిబాయి పూలే ప్రసిద్ధినొందితే తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయినిగా షేక్ ఫాతిమా ప్రఖ్యాతి నొందారని సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారుపేటలో జరిగిన షేక్ ఫాతిమా 193వ జయంతి సభకు అధ్యక్షత వహించిన సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ పేర్కొన్నారు. సాహితీ భారతి కోశాధికారి మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ మహిళా విద్య కోసం కృషి చేసిన వారిలో జ్యోతిరావు పూలే ప్రముఖులని వారి బాటలో వారి సతీమణి సావిత్రిబాయి పూలే కూడా నిరంతరం మహిళాభ్యుదయం కోసం పాటుపడ్డారని వారితోపాటు షేక్ ఫాతిమా కూడా మహిళా విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు .సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహిళా విద్య కోసం పాఠశాలను ఏర్పాటు చేయాలనుకుంటే ఎవరూ ఇల్లు ఇవ్వలేదు అన్నారు .అటువంటి పరిస్థితుల్లో షేక్ ఉస్మాన్ అనే అతను తన ఇంటిని పాఠశాల నిర్వహణకు ఇవ్వటమే కాక తన సోదరి అయినా షేక్ ఫాతిమాను కూడా సావిత్రిబాయి పూలేకు సహకారిగా ఏర్పాటు చేశారన్నారు. సావిత్రిబాయి పూలే తో పాటు ఫాతిమా కూడా ఉపాధ్యాయ శిక్షణ పొంది తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలిగా చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ సభలో ఎన్ కృష్ణ పువ్వాడ వెంకటేశ్వర్లు,ఏం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి తదితరులు షేక్ ఫాతిమా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## ఒడ్డు చేరాక తెప్ప తగలేశారు సీఎం: జెల్ది భాగ్య శ్రీధర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకి ఇచ్చిన హామీలే అమలు చేయాలని అడుగుతున్నాం కానీ గొంతెమ్మ కోర్కెలు ఏమీ లేవని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( ఎఐటియుసి అనుబంధం) బాపట్ల జిల్లా సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఎఐటియుసి నేతృత్వంలో మున్సిపల్ కార్మికుల సమ్మె మంగళవారం 7 రోజు కొనసాగింది.ఈ సందర్భంగా శ్రీధర్ మీడియాలో మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు మొత్తం పరిష్కారం చేస్తానని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇస్తానని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒడ్డు చేరాక తెప్ప తగలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మిక సంఘం ఎఐటియుసితో కలిసి ఇతర కార్మిక సంఘాల నాయకులతో ప్రభుత్వ పెద్దలు రెండు దఫాలుగా చర్చలు జరిపి సమ స్యలు పరిష్కరిం చడంలో ముందుకు పోనందున జనవరి 6 నుండి చేయాల్సి న సమ్మె జనవరి 3 నుండే సమ్మెలోకి వచ్చామన్నారు. కరోనాను లెక్కచేయకుండా పనిచేసి మరణించిన కార్మికులకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఆప్కాస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యార న్నారు, 62 సం,లు పూర్తి అయిన, అనారోగ్యం పాలైన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలన్నారు, మున్సి పల్ కార్మిక సంఘం నాయకులతో చర్చించి పరిష్కరించాలన్నారు.

## వివాహిత మృతి పై కేసు నమోదు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం పోటుమెరక గ్రామానికి చెందిన రేపల్లె ప్రియాంక మృతి పై కేసు నమోదు చేసినట్లు మంగళవారం చోడయపాలెం ఎస్సై అబ్దుల్ రజాక్ తెలిపారు. పోటు మెరక గ్రామానికి చెందిన రేపల్లె రామాంజనేయులు కుమార్తె ప్రియాంకకు అదే గ్రామానికి చెందిన పూర్ణచంద్రరావు కు రెండు సంవత్సరాల క్రితం వివాహం అయిందన్నారు. అయితే ఈ నెల 4వ తేదీన క్షణికావేశంలో ప్రియాంక ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పు అంటించుకోవడంతో తీవ్రంగా గాయపడిందన్నారు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రియాంకను గుంటూరు జి జి హెచ్ కు తరలించగా చికిత్స పొందుతూ సోమ వారం సాయంత్రం మృతి చెందిం దన్నారు. రేపల్లె తాసిల్దార్ మల్లికార్జున రావు సమక్షంలో శవ పంచినామా నిర్వహి ంచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతురాలకు 9 నెలల బాబు ఉన్నాడని తెలిపారు.

## 430 వ రోజు అన్న క్యాంటీన్



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 430 వ రోజు కర్లపాలెం మాజి ఎంపిటిసి, కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ పుట్టిన రోజు సందర్భంగా వారి సహకారంతో దాదాపు 320 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగి ంది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వా మ్యులు అయ్యి త మ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

# సీఎం జగన్ దిగి రావాలి?!

మొదటి పేజీ తరువాయి రిటైర్డ్ కాలేజి లెక్చరర్స్ అసోసియేషన్ జోనల్ కార్యదర్శి గోరంట్ల పిచ్చయ్య అన్నారు. అంగన్వాడీల సమ్మె పట్ల రాష్ట్రప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద 24 గంటల నిరవధిక రిలే నిరాహారదీక్షలు 4వరోజు శిభిరాన్న పిచ్చయ్య ప్రారంబించారు. ఈ దీక్షలో కనిగిరి ప్రాజెక్టు నుంచి 10 మంది దీక్షల్లో కూర్చున్నారు. ఈ దీక్షా శిబిరానికి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఈదర అన్నపూర్ణ అధ్యక్షత వహించగా పిచ్చయ్య ప్రారంభిస్తూ అంగన్వాడీలకు ప్రతిపక్షనేతగా జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీలు అమలు కోసం కనీసం వేతనాలు ఇవ్వాలని 29 రోజులుగా పోరాడుతుంటే ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ ఎస్మా విదించడం సరైందికాదన్నారు. పోస్టల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, యస్.డబ్ల్యు.యఫ్. రీజినల్ ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఓ.పి.డి.ఆర్.రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్, సిపిఐ(యం.యల్.) రెడ్ స్టార్ జిల్లాకార్యదర్శి బఈమవరపు సుబ్బారావు, సిఐటియు జిల్లాఉపాధ్రక్షులు జి.వి.కొండారెడ్డి, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ మారెళ్ళ సుబ్బారావు, సిఐటియు జిల్లాఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కాలం సుబ్బారావు యం.రమేష్, జిల్లాకార్యదర్శులు పి.కల్పన, టి.మహేష్ జిల్లా నాయకులు దామా శ్రీనివాసులు పాల్గొన్నారు.

### 21వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె

సమగ్ర శిక్ష ఉద్యోగుల 21వ రోజు నెరవధిక సమ్మె అధ్యక్షులు హరి బాబు జనరల్ సెక్రెటరీ కళ్యాణిగారి ఆధ్వర్యంలో జరిగింది. జిల్లాలో సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు 415 మందికి షోకాస్ నోటీసులు ఇవ్వడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ కూడా షోకాజ్ నోటీసులు తీసుకొని ర్యాలీగా సమగ్ర శిక్ష జిల్లా ఆఫీసుకు వెళ్లడం జరిగింది. అక్కడ షోకాజ్ నోటీసులను దహనం చేయడం జరిగింది షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా కార్యాలయం ముందు నినాదాలు చేయడం జరిగింది. ఈ నిరసనలు సిఐటి జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మహిళా నాయకురాలు కల్పన గారు పాల్గొన్నారు.

### 15వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

మున్సిపల్ కార్మికుల సమ్మె 15 రోజుకు చేరింది. సమ్మెకు మద్దతుగా ఒంగోలు పట్టణాభివృద్ధి కమిటీ నాయకులు మారెళ్ళ సుబ్బారావు ముస లారెడ్డి అంజిరెడ్డి మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించారు. గత 15 రోజుల నుండి ఒంగోలు నగరంలో చెత్త కుప్పలుగా తయారయ్యి ఒంగోలు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అంటువ్యాధులు విష జ్వరాలు వస్తున్నాయని మరలా కరోరా పంజాబ్ ఇస్తుందని రోజు పట్నాలు శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచమంటే ఒక్క రూపాయి కూడా పెంచనని అనటం రాష్ట్ర ప్రభుత్వం చాలా సిగ్గు మాలిన చర్య అన్నారు. తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్య పరిష్కారం చేయాలని



లేకుంటే మేము కూడా ప్రత్యక్ష అందులోకి దిగుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి చీకటి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, యు రత్నకుమారి, కే. మోహన్రావు, ఎం. శ్రీలక్ష్మి, కే.బాలకృష్ణ సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ తంబి శ్రీనివాసులు ఆర్.శ్రీనివాసరావు కే వెంకటేశ్వర్లు ఎం లక్ష్మీకాంతం జి నరసింహం బి దివ్య బి రామారావు తదితరులు పాల్గొన్నారు.

### 108, 104 ఉద్యోగులు సమ్మె నోటీసులు

రాష్ట్ర ప్రభుత్వం 108, 104 ఉద్యోగుల సమస్యలను ఏ నెల 22వ తేదీ లోపు పరిష్కరించుకుంటే 23వ తారీకు నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఉద్యోగులు హెచ్చరించారు. మంగళవారం ఒంగోలు డిఆర్ఓ లతని, డిఎంహెచ్వోను కలిసి సమ్మె నోటీసు ఇచ్చారు. 2019లో ముఖ్యమంత్రి చెప్పిన మాటలు ప్రకారంగా అందరినీ ఆప్కాస్లో చేర్చాలని. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖలోనూ ఇతర ప్రభుత్వ శాఖల్లోనూ అర్హులైనటువంటి వారిని 108, 104లో ఉన్నటువంటి వారిని వెయిటేజ్ ఇచ్చి ఆ ఉద్యోగాల్లో నియమించాలని కోరారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్లో ఉద్యోగులందర్నీ ఆప్కాస్లో చేర్చాలి, జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలి వేతనాలు చెల్లించాలి, పిఎఫ్ యాజమాన్యం చెల్లించకుండా కార్మికుల దగ్గరనే రెండువైపులా కటింగ్ చేస్తా ఉంది అలా కాకుండా యాజమాన్యం వాటాన్ని చెల్లించాలని చెప్పి డిమాండ్ చేస్తున్నా వాహనాలకు సంబంధించి ఫిట్నెస్ సరిగా ఉన్నందువలన నిరంతరంతో పని చేయాల్సి వస్తుందని, ఈ సమస్యలన్నిటిని పరిష్కరించాలని చెప్పి డిమాండ్ చేస్తా ఉన్నాం. లేనిపక్షంలో 23 నుంచి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 11న జగనన్నకు చెబుదామని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం, 14వ తారీఖున ప్రజా ప్రతినిధులకు మంత్రులకు వినతిపత్రం అందజేస్తాం, తర్వాత మంత్రికి ముఖ్యమంత్రికి మెయిల్ ద్వారా మా వినతులు ఇస్తాం. అప్పటికి పరిష్కారం కాకపోతే 23 నుంచి సమ్మెలోకి వెళ్తాం, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఈ సమస్యలను పరిష్కారం చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 108 104 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు, సిఐటియు ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, 104 జిల్లా అధ్యక్షుడు ఏ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కే. రవి వర్మ, 108 జిల్లా కోశాధికారి కే. ఆదాం నాయకులు, బి. భాస్కర్, , 104నాయకులు రామాంజనేయులు, పవన్, స్వాతి, శ్వేత శేషయ్య, తదితరులు సమ్మె నోటీసును అధికారులకు అందచేశారు.

# మళ్లీ జగన్మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి

**– మండల వైసీపీ కన్వీనర్ బత్తిన**



జరుగుమల్లి, మేజర్న్యూస్: 2019 ఏడాదిలో 152 అసెంబ్లీ స్థానాలు దక్కించుకున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి అది సాధ్యపడింది అన్నారు. 2024 కూడా 175 స్థానాలు అసెంబ్లీ సీట్లు భారీ మెజార్టీతో దక్కించేందుకు ఖాయమంటూ మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ జోష్యం చెప్పారు. మంగళవారం మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుమల్లిలో భారీగా కేక్ కటింగ్ కార్యక్రమం ఆ గ్రామ వైసిపి నాయకుడు దుంప అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పంగులూరి వారి పాలెం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు చేతుల మీదుగా కేక్ కట్ చేసి కార్యక్రమం చేపట్టారు. తోలుతా గ్రామంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహ నికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ వేడుకలు చేపట్టడం జరిగింది అన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల కోసం 2019 నుంచి ఇప్పటిదాకా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం ఒక వరం చేపట్టడం గొప్ప విశేషం అన్నారు. ఈసారి ఎన్నికల్లో మన ముఖ్యమంత్రి కొండేపి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఉద్దేశంతో నియోజవర్గానికి ప్రస్తుతం మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబును ప్రకటించడం జరిగింది అన్నారు. అధిక మెజారిటీతో గెలిపించి మన ముఖ్యమంత్రికి కొండేపి నియోజకవర్గ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ బాబును గెలిపించి కానుకగా పంపిస్తామని ఆ బాధ్యత గ్రామాల్లో మండల వైసీపీ నాయకుల కలిసిమెలిసి వైసిపి పార్టీ జెండా ఎగరవేయుటకు సాయి శక్తులుగా కృషి పట్టుదలతో పని చేస్తామని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో ఏలూరుపాడు గ్రామ వైసిపి నాయకుడు చుండి శీను, నందనవన సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మలపాటి మధుబాబు, జరుగుమల్లి వైసిపి నాయకులు కే.ప్రశాంత్ రెడ్డి, కే.హర్షవర్ధన్ రెడ్డి, డి.హనుమాన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కే.పున్నారావు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి

ఒంగోలు, మేజర్న్యూస్ : ప్రకాశం భవనంలోని స్పందన కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2024-25వ సంవత్సరానికి తయారు చేయడానికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జిల్లా ముఖ్య కార్యనిర్వాహణ అధికారి బి. జాలి రెడ్డి, జిల్లా పంచాయతి అధికారి జి. వి నారాయణ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి మండలం నుంచి ఆరుగురు టీఓటీ (ఎంపీడీవో, ఈవోఆర్డీ, ఏఈ పిఆర్, ఏఈ ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్స్) పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వారు మాట్లాడుతూ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడానికి ప్రస్తుతం మనకు ఉన్న పథకాలు నవరత్నాలు, ఉపాధి హామీ పథకం, నాడు నేడు, జలజీవన్ మిషన్, విద్య వైద్య రంగాలకు సంబంధించిన పథకాల ద్వారా సుస్థిర అభివృద్ధి సాధించే దిశగా గ్రామ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. అలాగే గ్రామాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే అందుకు తగ్గ ప్రణాళిక వేసుకొని గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పెంచుకోవాలని చెప్పారు. జడ్పీ సీఈవో మాట్లాడుతూ మండల, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారీలో ఉపాధి హామీ, ఫారెస్ట్, పంచాయతీరాజ్, నీటి సరఫరా తదితర శాఖలు కూడా తమ కార్యాచరణ ప్రణాళికలను మండల, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల్లో సమ్మిళితం చేసి సంబంధిత ప్రజలకు గరిష్ఠ ప్రయోజనాం చేయాలని సూచిం చారు.కార్యక్రమంలో జిల్లా అధి కారులు ఎస్ఈ ఆర్డబ్ల్యుఎస్, ఎస్ఈ పిఆర్, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్, ఏపిఎం డిఆర్డిఏ డివి జనల్ అధికారులు, ఏంపి డిఓలు, విస్తరణ అధికారులు, మండల రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHIAK GOUSEYA (Old Name) W/o. SHAIK SALAR, R/o. D.No.10-4-27, 18th ward, GBC Road, Bapatla – 522101. Changing my name from SHIAK GOUSEYA (Old Name) to **SHAIK GOWSYA (New Name)** henceforth I am being called as **SHAIK GOWSYA (New Name)** for all purposes

CHANGE OF NAME

I, SHIAK SALAR (Old Name), R/o. D.No.10-4-27, 18th ward, GBC Road, Bapatla – 522101. Changing my name from SHIAK SALAR (Old Name) to **SHAIK SALAR (New Name)** henceforth I am being called as **SHAIK SALAR (New Name)** for all purposes

# ఎస్మా నిరసిస్తూ కార్మిక, ప్రజా సంఘాల రాస్తారోకో

**ఆర్టీసీ డిపో దగ్గర రోడ్డుపై బైటాయింపు, అరెస్టు**



ఒంగోలు, మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెపై ఎస్మాని విధించడాన్ని వ్యతిరేకిస్తూ, మున్సిపల్, సమగ్ర శిక్ష కార్మికుల, ఉద్యోగుల సమ్మెలను వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జైల్భరో పిలుపు మేరకు మంగళవారం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర రాస్తారోకోను చేపట్టారు. ముందుగా సిఐటియు జిల్లా కార్యాలయం నుండి బస్టాండ్ వద్దకు ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ టియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం సమ్మెను పరిష్కారం చెయ్యక పోగా నిర్బంధాన్ని ప్రయోగించటం దుర్మార్గమని వెంటనే అంగన్వాడీల సమ్మెపై విధించిన జీవో నెంబర్ 2ఎస్మా చట్టాన్ని ఉపసం హరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు చీకటి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ సమ్మె పట్ల నిర్బంధాన్ని ప్రవేశపెట్ట డమే కాక అబద్దాలను ప్రచారం చేస్తుందని వాస్తవంగా పెంచింది వెయ్యి రూపాయలు అయితే మొత్తం మేమే పెంచే మన పద్ధతుల్లో ప్రచారం చేయటం ద్వారా ప్రజలలో అంగన్వాడీ సమ్మె పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్ట డానికి ప్రయత్నం చేస్తా ఉందన్నారు. ఈ ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకొని చర్చల ద్వారా వారి కోరికలను ఆమోదించి అమ లు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జయంతి బాబు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వి.బాలకోటయ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల న్యాయ మైన సమస్యలను నాలుగు సంవత్సరాల నుండి పరిష్కరించడంలోను, మున్సిపల్ వర్కర్స్ని రెగ్యులర్ చేస్తానని చెప్పిన మాటలువిషయంలో, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవటంలో విఫలమైందని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే చర్చల ద్వారా ఉద్యోగుల కార్మికుల అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఇతర కార్మిక ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఉద్యమం చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు పి.కల్పన, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కంక ణాల రమాదేవి ,కౌలు రైతు సంఘం జిల్లా అధ్య క్షుడు ఎస్కే మాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నేరుసుల వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురాం, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ వినోద్, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి టి. తిరుపతయ్య, రజకవృత్తిదారుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మంచికలపాటి శ్రీనివాసరావు తది తరులు మాట్లాడారు. సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి భత్తుల గోపాలరావు, ఎల్ఐసి యూనియన్ నాయకులు పి. సుబ్బారావు, సిఐటియు జిల్లా నాయకులు టి. మహేష్ బంకా సుబ్బారావు, పి. ఆంజనేయులు, జి. రమేష్, రాంబాబు, తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం పోలీసులు రాస్తారోకో నిర్వహిస్తున్న వారిని బలవంతంగా అరెస్టులు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తరలించారు. వారిని వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

## పట్టణ పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

కనిగిరి, మేజర్న్యూస్: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్లో మున్సిపల్ కమిషనర్, పాలకవర్గముతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మెలో పాల్గొనడం వలన పట్టణంలో వ్యర్థపదార్థాలతో చెత్తా చెదారంతో అపరిశుభ్రంగా ఉన్న కారణంగా మున్సిపల్ కార్మికులు బదులు ప్రైవేట్ వ్యక్తులతో పట్టణాన్ని పరిశుభ్రంగా చేయుటకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలియజేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా చేయుటకు స్వచ్ఛంద సంస్థలు వారు స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఇంచార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్న కేశవలు మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు, కౌన్సిలర్స్ దేవకీ రాజీవ్, వేల్పుల వెంకటేశ్వర్లు, తమ్మనేని సుజాత, పులి శ్రీనివాసురెడ్డి పాల్గొన్నారు.

## వాసవి క్లబ్,సంతూర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోనీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో సంతూర్ సోప్ కంపెనీ సౌజన్యంతో మంగళవారం సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.సంతూర్ సోప్ కంపెనీ రూరల్ ఏ ఎస్ ఎం పి. సత్యనారాయణ,జె ఎస్ ఓ బి.కోటేశ్వరరావు,పి ఎస్ కే ఏజన్సి ప్రొప్రేటర్ పి సురేష్ కుమార్ల పర్యవేక్షణలో పోటీలు నిర్వహించారు.పోటీలో 60 మంది మహిళలు,బాలికలు పాల్గొనగా ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులను పదిమందికి,మరియు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్టులను అందించారు.మొదటి బహుమతిని పెనుగొండ నాగరాజ కుమారి,రెండవ బహుమతిని వాకా రోజారని,మూడవ బహుమతిని కలపాల మానస గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ గవర్నర్ కే.కల్యాణి, డిప్యూటీ గవర్నర్ పువ్వాడ నారాయణ,వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బూర్లె సుబ్బారావు,వనిత క్లబ్ ప్రెసిడెంట్ కోట నాగ జయలలిత,అద్దేపల్లి-భట్టిప్రోలు ఆర్యవైశ్య మహిళా సంఘ అధ్యక్షురాలు తూనుగుంట్ల నాగ సుధారాణి లు కార్యక్రమాలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బూర్లె రామప్రసాదు,చందలూరి రామకోటేశ్వరరావు,చెన్నా వెంకట ఉమామహేశ్వర రావు,తూనుగుంట్ల వెంకటేశ్వరగుప్త, బొలిశెట్టి శ్రీనివాస రావు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## దగ్గుమల్లి ప్రసాదరావు రిటైర్ ఐ ఆర్ ఎస్ జన్మదిన వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ బాపట్ల క్రిస్టియన్ భవన్లో దగ్గుమల్లి ప్రసాదరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలుగుదేశం పార్టీ సభ్యులు, కుటుంబ సభ్యులు, అభిమానుల ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకుపండ్లు.బ్రెడ్లు అభిమానులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవతోటి సుందరయ్య, అల్లాడి శ్యాంబాబు, పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని, నాగభూషణకుమారి, ఝాన్సీ రాణి, రజిని, పద్మ నజ్మా సుజాత, కరిముల్లా, రోసియా, జీవన్ పాల్గొన్నారు.

## సెలవదినాల్లో విద్యాసంస్థలు తరగతులు నిర్వహించవద్దు: డి ఈ ఓ బాపట్ల

బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా విద్యాశాఖ పరిధిలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలకు తెలియజేయునది ఏమనగా2023-2024 విద్యా క్యాలెండర్ ను అనుసరించి.ది 09.01. 2024 నుండి 18. 01. 2024 వరకు పది రోజులు సంక్రాంతి సెలవులు ప్రకటించడమైనది .కావున అన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యా క్యాలెండర్ నియమ, నిబంధనలను తప్పనిసరిగా పాటించవలెను.ఈ సెలవు దినములలో తరగతులు నిర్వహించకూడదు అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డి ఈ ఓ పత్రిక సమావేశంలో తెలిపారు. నిన్న నిర్వహించిన సోదాల్లో ఒక ప్రైవేట్ విద్యా సంస్థ నిర్వహించిందని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇరవై లక్షల సి.ఎం సహాయనిది చెక్కు అందచేత



రేపల్లె, మేజర్‌న్యూస్:పెనుమూడి గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధప డుతూ అనారోగ్యం నిమిత్తం సర్వం కోల్పోయిన దిక్కుతోచనా స్థితిలో గ్రామ సర్పంచ్ దారం విజయ్ ద్వారా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటర మణ రావు దృష్టికి తమ సమస్యను తీసుకురాగానే చలించిపోయిన ఎంపి తన సిబ్బందితో చెప్పి సీఎం సహాయ నిధికి దరఖాస్తు పెట్టించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడి ఆ కుటుంబానికి అండగా ఉండడానికి 20 లక్షల రూపా యలను మంజూరు చేయి ంచారు ఆ చెక్కును మంగళవారం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆ కుటుంబ పెద్ద అయిన బొమ్మిడి పద్మా వతి కి 20 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచే శారు.

**మోపిదేవికి జీవితాంతం ఋణ పడి ఉంటాం**

ఆర్థిక ఇబ్బందుల తో సతమత మవుతున్న సమయంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు సి.ఎం. సహాయ నిధి చెక్కును ఇచ్చి మా కుటుంబానికి ఆదుకున్నారని మోపిదేవి కి జీవితాతం ఋణపడి ఉంటామని కుటుంబ సభ్యులు తెలిపారు.

**మోపిదేవి కి సర్పంచ్ విజయ్ కృతజ్ఞతలు**

పంచాయతీ పరిధిలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కుటుంబాన్ని ఆదుకోవాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ రావు దగ్గరకు వెళ్ళగానే ఆయన చూపించిన ప్రేమ వెలకట్టలేనిదని పెనుమూడి గ్రామ సర్పంచ్ దారం విజయ్ అన్నారు వారి సమస్యను విన్నవించగానే చలించి పోయిన ఎంపి వెంటనే ఆ కుటుంబాన్ని ఆదుకునే క్రమంలో అతి తక్కువ సమయంలోనే 20 లక్షల రూపాయలు మంజూరు చేయించడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు గ్రామం తరపున మోపిదేవికి కృతజ్ఞతలు తెలిపారు.

## సామాజిక న్యాయం దిశగా వైఎస్ జగన్ పాలన



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరుమండలంలోని చినపులివర్రు సచివాలయ పరిధిలో మంగళవారం జన్ భగీరథ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి పి దానయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధులుగా వైస్ ఎంపీపీ కనపర్తి మాణిక్యం సచివాలయ కన్వీనర్ మాతంగి రత్నకుమార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మార్గంలో ఆయన ఆలోచన విధానంలా పరిపాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని గత ప్రభుత్వాలు హామీలు ఇచ్చి మరిచిన కోట్ల విలువైన భూమిలో భారతదేశం గర్వించే విధంగా వందల కోట్లతో నిర్మాణం చేపట్టిన అంబేద్కర్ విగ్రహం జగన్మోహన్ రెడ్డి పాలనకు నిదర్శనమని తిరిగి మరలా మరలా అంబేద్కర్ గారి ఆలోచన విధానంతో బాబు జగజీవన్ రావ్ ఆశయాలతో పాలన చేసే వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని బలపరచాలని ఈ సందర్భంగా అంబేద్కర్ సామాజిక న్యాయానికి నేను కట్టుబడి ఉంటా అని ప్రతిజ్ఞ చేసిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలో సచివాలయ ఉద్యోగులు వాలెంటర్లు వివిధ శ్రేణి నాయకులు సంతకాలు చేసి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ కనపర్తి మోహన్ రావు వెల్ఫేర్ అధికారి సుబ్రమణ్య స్వామి, వైసిపి నాయకులు దున్న వెంకయ్య బాణాల రవి మాతంగి వరరాజు బాబు సొంటి సుబ్బారావు వెనిగళ్ళ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు అయోధ్య అక్షింతలు వితరణ



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 13 వ వార్డులో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతలు, రామాలయ చిత్రాలు,కరపత్రాలు గడప గడప కూ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ్రెడ్డి రజని మాట్లాడుతూ పవిత్రమైన ఈ కార్యాన్ని మనకు దక్కిన మహద్భాగ్యంగా అదృష్టంగా భావించి విజయవంతం చేసి రామానుగ్రహం పొందవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పేరాల శేషగిరావు,సింగారావు,గ్రంధి నాగేంద్రరావు,ఉప్పాల నాగరాజు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## నిరసనలతో హోరెత్తిన బాపట్ల కోర్టు ప్రాంగణం



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఎ. పి. భూ హక్కుల చట్టంను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ బాపట్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు చేసిన నినాదాలు బాపట్ల కోర్టు ప్రాంగణమంతా హోరెత్తాయి. స్థానిక బాపట్ల కోర్టు ప్రాంగణంలో జనవరి ఒకటి సోమవారం బార్ ఫెడరేషన్ పిలుపు మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు అందరూ హాజరైన ఎ. పి. భూ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా నినదించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఎ. పి. భూ హక్కుల చట్టం సామాన్య ప్రజలకు గొడ్డలి పెట్టు అని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని నినదించారు. ఈ సందర్భంగా బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమా లీలాకృష్ణ మాట్లాడుతూ ఎ. పి. భూ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా బాపట్లలో రిలే దీక్షలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో న్యాయవాదులు అందరూ పాల్గొని ఎ. పి. భూ హక్కుల చట్టాన్ని రద్దు పరిచే వరకు కలిసి పోరాటం చేద్దామన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పులిపాక రఘురామ్, నల్లమోతు సుబ్బారావు, నందనవనం ప్రసాదరావు, దుద్దుకూరి భాస్కర్, విన్నకోట సత్య ప్రసాద్, జడ్. భాషా, సతీష్ రాజా, డి. ఫిలిప్, కిషోర్, సి. ప్రేమ్ చంద్, ఎ. ప్రతాప్, ఎల్. శ్రీనివాసరావు, స్టాలిన్ విమల్ కుమార్, కొర్నేల్, బి. కమల్ కుమార్, జనరల్ సెక్రటరీ ఇమ్మడిశెట్టి బాలకృష్ణలతో పాటు పలువురు సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు ఉషారాణి, నాగమోహిని, దివ్య, కత్తి.నాగలక్ష్మి, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బి ఆర్ అంబేద్కర్



కర్లపాలెం,మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కర్లపాలెం పంచాయతీ సర్పంచ్ నక్కా లలిత కుమారి అన్నారు.జన్ భాగీదారి కార్యక్రమంలో బాగముగా భారతరత్న డా .బి.ఆర్ .అంబెద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం స్వరాజ్ మైదానంలో ఏర్పాటు సందర్భముగా ఘన నివాళి , సంతకాల సేకరణ కార్యక్రమంను మంగళవారం సర్పంచ్ నక్కా లలిత కుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి ఏ.ఏలీషాబాబు , కర్లపాలెం-2 ఎంపీటీసీ అసిఫ్ అలీ ,కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్మా చట్టంను వెనక్కితీసుకోవాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అంగన్వాడీలు వారి సమస్యలు పరిష్కారం కోసం రాజ్యాంగం ఇచ్చిన సమ్మె హక్కును వినియోగించుకుంటు న్నామని అంగన్వాడీ యూనియన్ నాయకులు అన్నారు. అంగన్వాడీలు నిరవధికంగా చేస్తున్న నిరసన కార్యక్రమం మంగళవారం నాటికి 29 రోజుల కు చేరింది.ఈ సందర్భంగా యూనియన్ నాయ కులు మాట్లాడుతూ సమ్మె చేస్తుంటే మా అంగన్వాడీల సమస్యలను పట్టించుకోన కుండా నిర్లక్ష్యంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అత్యవసర సేవల పేరుతో ఎస్మా పరిధిలోకి తీసుకొచ్చి అంగన్వాడీలను బెదిరించడం సరైనది కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడి మహిళల సమస్యలను పరిష్కరించాలనే చిత్తశుద్ధి ఉంటే అంగన్వాడీ లకు జగనన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అయి న,తెలంగాణ కన్న ఇస్తాన్న అదనపు వేతనాన్ని పెంచాలని అంగన్వాడి యూని యన్ భట్టిప్రోలు నాయకులు రమా దేవి,సూర్యలక్ష్మి,గృహలక్ష్మి డిమాండ్ చేశారు.జగన్మోహా న్ రెడ్డి ప్రతి మీటింగ్ లోను నా అక్క చెల్లెమ్మలు,అమ్మలు అని చిలక పలుకులు పలుకుతూ,నేడు ఆ అక్క చెల్లెలు 29 రోజుల నుండి రోడ్డు మీదకి లాగాడన్నారు. జగన్మోహన్ రెడ్డి అడగకుండానే కార్పొరేట్లకు కాంట్రాక్టులు కట్టబెట్టి, నచ్చిన వారికి పదవులను కట్టబెడుతున్నాడు గా నీ అంగన్వాడీలకు ఇచ్చిన హామీని అమలు చేయమంటే బెదిరింపులకు పాల్ప డుతూ ఉద్యోగం నుండి తొలగిస్తానంటూ సర్కుల ర్లు,జీవో లను చేయడం ప్రభుత్వం యొక్క నియంతృత్వానికి పరా కాష్ట అనివారన్నారు. సమ్మె శిబిరం వద్ద నుండి ర్యాలీ గా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిర సనను తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో చెల్ల మ్మ, వాణి,రత్నకుమారి, మమత, దివ్య,లక్ష్మి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి.మనోజ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సత్య నారాయణ, అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

# పారదర్శకంగా 22న ఓటర్ల జాబితా విడుదల: ఆర్డీఓ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 22వ తేదీన పారదర్శకంగా 22వ తేదీన ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు ఆర్డీవో విశ్వేశ్వరరావు తెలియజేశారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో వీక్లీ రివ్యూను నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఒంగోలు నగరం కొత్తపట్నం, ఒంగోలు రూరల్ మండలాల్లో ప్రతి పోలింగ్ స్టేషన్‌లో మౌలిక వసతుల ఏర్పాటుపై పూర్తి స్థాయిలో పరిశీలన చేస్తున్నామని తెలిపారు. అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదిక తయారు చేసి దానికి తగ్గ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఒంగోలు నియోజకవర్గంలో జనవరి 22వ తేదీన ఓటరు లిస్టులు తుది జాబితా విడుదల చెయ్యటం జరుగుతుందని, నియోజకవర్గంలోని 259 పోలింగ్ స్టేషన్‌లలో అర్హత ఉన్న ప్రతి ఒక్క ఓటరు ఫారం 6,ద్వారా కొత్త ఓట్లు చేరే అవకాశం వినియోగించు కోవాలని కోరారు. ముందుగా తమకు రెండవ చోట ఓటు లేదనే ఓటరు డిక్లరేషన్ లెటర్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాసిల్దార్ మురళి, పొలిటికల్ పార్టీలు, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, కటారి సంజీవ్ టీడీపీ. స్వరూప్, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, కాంగ్రెస్ రసూల్, సిపిఎం రమేష్, కట్టా శ్రీదేవి, బిఎల్‌వోలు అధికారులు పాల్గొన్నారు.

# తిరుప్పావై పాశుర ప్రవచన యజ్ఞంలో శ్రీకృష్ణుడుకి జ్యోతుల కైంకర్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: నెలరోజుల పాటు జరిగే తిరుప్పావై పాశుర యజ్ఞంలో 24వ పాశురం దివ్యమైన పాశురం అని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. భగవంతుని సాక్షాత్కారం కోసం 24 రోజులుగా చేస్తున్న తిరుప్పావై వ్రతంలో స్వామివారు గోపికలకు సాక్షాత్కరించిన రోజుగా ఈ పాశురం ప్రసిద్ధిగాంచిందని అన్నారు. స్వామివారి దర్శనంతో పుల కించిన గోపికలు ఆరోజు ఏ విధంగా రేపల్లెలో జ్యోతుల కైకర్యాన్ని స్వామి వారికి సమర్పించారో అదే సంప్రదాయాన్ని అనుసరిస్తూ గాంధీరోడ్డులోని గీతామందిరంలో జరుగుతున్న తిరుప్పావై ప్రవచనంలో గీతా మందిరం భక్త బృందం జ్యోతులు వెలిగించి స్వామివారికి హారతులు సమర్పించారు. గోదా దేవిని కీర్తిస్తూ మంగళ హారతులు పాడారు. జ్యోతి స్వరూపుడైన పరమాత్మ సాక్షాత్కారంతో మానవులలో ఉన్న అజ్ఞానమన్న చీకట్లు తొలగిపోయి జ్ఞానాన్ని ప్రసాదించే దివ్య జ్యోతి తిరుప్పావై వ్రతమని, ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణ పరమాత్మ దివ్య ఆశీస్సులు పొందవలసిందిగా ఉపన్యాసములు పొన్నూరు వేంకట శ్రీనివాసులు కోరారు. భోగిరోజు గోదా శ్రీరంగనాధుల కళ్యాణంతో తిరుప్పావై వ్రతం ముగుస్తుందన్నారు.

# మిరప పంటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి ప్రత్యూష



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పి.గుడిపాడు, గంగవరం గ్రామాల్లో మంగళవారం ఉద్యాన శాఖ అధికారి డి.ప్రత్యూష మిరప సాగు చేసే రైతుల పొలాలును పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సూక్ష్మ పోషక లోపం రాకుండా మిరప నాటిన 50, 65, 80, 95 రోజులకు ఒకసారి 2.5 నుండి ఐదు గ్రాములు సూక్ష్మ పోషక మిశ్రమం లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని నేల రకాన్ని బట్టి నీటిని అందించాలని రైతులకు తెలిపారు. మిరప లో ట్రైకోడెర్మా విరిడి , సూడోమోనాస, బెవేరియాబసీనియా విరివిగా వాడాలన్నారు. రైతులు పొలం చుట్టూ జొన్న పట్టి వేయాలి తద్వారా రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు అని తెలిపారు.నీటి సదుపాయం ఉన్న రైతులు తప్పనిసరిగా బిందు సేద్యం, మల్చింగ్ వంటి పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా రైతులకు రాయితీ మీద తైవాన్ స్ప్రేయర్లు, మినీ ట్రాక్టర్లు, తీగజతి కూరగాయల పెంపకం కొరకు రాళ్ళ పందిరి అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో విఎఎ దుర్గా ప్రసాద్, వెంకటేష్ రైతులు పాల్గొన్నారు.

# 29వ రోజుకు చేరిన అంగన్వాడీలు సమ్మె



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను సాధించుకుని తీరుతామని సిఐటియు జిల్లా కార్యదర్శి బంక సుబ్బారావు చెప్పారు. మండల కేంద్రమైన మద్దిపాడులో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బంక సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. సమ్మెలో సిఐటియు నాయకులు ఆదిలక్ష్మి, అంగన్వాడీలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# డిగ్రీ మూల్యాంకన కేంద్రం తనిఖీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ మూల్యాంకనం సందర్భంగా ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం అయిన డాక్టర్ మారెడ్డి అంజిరెడ్డి మూల్యాంకనం కేంద్రాన్ని పరిశీలించారు. కళాశాల వాతావరణం లో మూల్యాంకనం ఎలా జరుగుతుందో అధ్యాపకులు ద్వారా తెలుసుకున్నారు, విద్యార్థులు భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని మూల్యాంకనం జాగ్రత్తగా చేయండి మరియు మూల్యాంకనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి చెప్పారు.

ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం పరీక్షల కోఆర్డినేటర్, డీన్ డాక్టర్ డి. వెంకటేశ్వర్ రెడ్డి, విశ్వవిద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# తక్షణమే బిఈడి కౌన్సెలింగ్ నిర్వహించాలి

## – పిడిఎస్‌యు డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం 2023- 24 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ఎడ్ సెట్ ఫలితాలను 2023 జులై 14న ప్రకటించి నేటికీ 6 నెలలు కావస్తున్నా కౌన్సిలింగ్ నిర్వహించలేదని అర్హత సాధించిన 10.908 మందికి తక్షణమే కౌన్సిలింగ్ నిర్వహించాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం నాడు ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్ -ఛాన్సిలర్ అంజిరెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని సెట్లకు కౌన్సిలింగ్ నిర్వహించింది. ఇప్పటికే క్లాసులు ప్రారంభమైనవి, కానీ ఎడ్ సెట్ విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రారంభించకపోవడం వల్ల పదివేల తొమ్మిది వందల ఎనిమిది మంది ఈ విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కౌన్సెలింగ్ తక్షణమే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి సిహెచ్ సిసింద్రీ బాబు, నాయకులు అన్వేష్, దాసరి వెంకటేష్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకి ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ సంఘీభావం



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం నందు గత 14 రోజుల నుండి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఇంజనీరింగ్ వర్కర్స్ తమ డిమాండ్లను తీర్చాలని ప్రభుత్వం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన ధర్నాకి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తక్షణమే మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికులు, ఇంజనీరింగ్ వర్కర్స్ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, మార్కాపురం మండల అధ్యక్షులు తాటి రమేష్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కో-ఆర్డినేటర్ వీరిశెట్టి శ్రీనివాసులు, మార్కాపురం పట్టణ నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, విజయరావు నరసింహ, బొందిలి కాశీరామ్ సింగ్, పిచ్చయ్య, ఫణి, గుంటు మోషే, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొగాకు పంటల స్థితిగతులు పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పొగాకు పంటల స్థితిగతులను పరిశీలించిన బోర్డు వేలం నిర్వహణ అధికారి ఏ.శ్రీనివాసులు మంగళవారం జరుగుమల్లి మండలం పరిధిలో పాలేటిపాడు తూమాడు గ్రామంలో రైతు సాగు చేసిన పొగాకు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా బోర్డు వేలం అధికారి ఏ.శ్రీనివాసరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు అందరూ రెండు వరసలో అంతర సేద్యం చేసుకోవాలన్నారు. అలాగే పొగాకు లద్దె పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉన్నట్లయితే జాగ్రత్త గురించి వివరించారు పొగ తోటలు బెట్టకు వచ్చినట్లయితే ఒక నీటి తడి ఇవ్వవలెనని నీటిలో కలిగే ఎరువులను వాడవలెను అన్నారు. ఆకు మూడుతా ఉన్న మొక్కలను పీకి వేసుకోవాలని రైతులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జి.సిద్ధరాజు, జి.వెంకట్రావు, విద్యాధరరావు, ఏ.రామాంజనేయులు, ఎం.శ్రీనివాసులు, టి.నందిని పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు తహసీల్దార్ సందర్శన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఊటూరి కోటయ్య ప్రభుత్వ పాఠశాలను తాసిల్దార్ కెవి ప్రసాద్, ఏఎస్ఐ మోహన్ రావు, వ్యవసాయ అధికారి బి.ప్రసాద్‌రావు సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు గురించి పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్నటువంటి కుటుంబాలను ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ ధైర్యంగా ముందుకు వచ్చి మీకు నచ్చిన విధంగా ఓటు హక్కు వినియోగించాలని సూచించారు.

# 14న వెంకటేశ్వరకాలనీలో ముగ్గుల పోటీలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ విశ్వ వికాస భారతి సేవా సంస్థ, ప్రకాశం జిల్లా బిసి సంక్షేమ సంఘం ఒంగోలు నగర కార్యవర్గం ఆధ్వర్యంలో భోగి మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఒంగోలు వేంకటేశ్వర కాలనీలో ఈనెల 14వ తేదీన ఆదివారం భోగి రోజు మధ్యాహ్నం 3 గంటలకు ముగ్గులు పోటీలు నిర్వహించడం జరగుతుందని నిర్వహకులు తెలియజేశారు. ఆసక్తి కలిగిన మహిళలు 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 5గంటల లోపు పేర్లు నమోదు చేయించుకోవలసిందిగా కోరారు. పూర్తి వివరాల కోసం కార్యక్రమ నిర్వాహకులు శ్రీ పోతులూరి శివబ్రహ్మ చార్యులు 9849426294, మోటే భాస్కర్ 9700655684, పెరమన కమలాకర్ 9885524478, పందిటి శ్రీనివాస్ 7799483504 నంబర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు.



ఒక్క ఈవెంట్‌తో అటు నియోజకవర్గంలోనూ ఇటు జిల్లాలో రాజకీయ ఆరంగేట్రం చేశారు. జిల్లాలో ఎప్పుడూ లేని విధంగా జాతీయ స్థాయిలో పోటీలు.. భారీగా మౌత్ పబ్లిసిటీ.. ఒక్కమాటలో చెప్పాలంటే రాజకీయ పోటీలో గరికపాటి అన్నట్లు దర్శి నియోజవకర్గంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు సంకేతాలిస్తున్నాయి. అనతికాలంలోనే జనసేన పార్టీ నాయకులు గరికపాటి వెంకట్ తన మార్కు రాజకీయాన్ని దర్శి నియోజకవర్గంలో చాటుకున్నారు. తొలి షాట్‌లోనే ప్రజల్లోకి వెళ్లేలా కార్యక్రమాన్ని రూపొందించి పక్కాగా అమలు చేశారు. అందులో భాగంగా జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బండ లాగుడు బల ప్రదర్శన పోటీలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా భారీగా బహుమతులు నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి రోజు సగటున రూ.2.50 లక్షలకుపైగా బహుమతులతో నిర్వహించిన పోటీలకు ప్రజల ఆదరణ పెద్దఎత్తున లభించింది. ఇదే సమయంలో గరికపాటి వెంకట్ తన రాజకీయ బాటను కూడా చక్కగా రూపొందించుకున్నారు. ఒక్క కార్యక్రమంతో ఎన్నికలకు అతి తక్కువ సమయం ఉన్న తరుణంలో నియోజకవర్గంలోని ప్రజల్లోకి మౌత్ టాక్ ద్వారా ప్రతి గ్రామానికి ప్రతి ఒక్కరికీ జనసేన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఇప్పటికే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆశీస్సులతో పాటు, జిల్లా నాయకత్వం ఆశీస్సులు ఉన్న గరికపాటి రాబోయే రోజుల్లో రాజకీయంగా సంచలనాలు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది ఆయన రాజకీయ బలోపేతానికి మార్గమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే దర్శి జనసేనకు కేటాయించే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతున్న తరుణంలో గరికపాటికి ఇది కలిసొచ్చే అవకాశంగా చెప్పవచ్చు.

# రాజకీయ పోటీ.. గరికపాటి!!

## నూతనోత్సాహంతో రాజకీయ ఆరంగేట్రం - ఒక్క ఈవెంట్‌తో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు

## కార్పొరేట్ స్టైల్‌లో రాజకీయ భవిష్యత్తుకు బాటలు - విజయవంతంగా ముగిసిన ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

## విధ్వంసం తప్ప అభివృద్ధి లేదు: ముగింపు సభలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

## మహిళలకు ఏం న్యాయం చేశారో జగన్‌రెడ్డి - గరికపాటి ఎడ్ల బల ప్రదర్శన అదుర్స్ - జన సందోహమైన దర్శి










దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సైకో జగన్ రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని, జగన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్నదాతలను నిలువునా ముంచాడని మాజీ మంత్రి, చిలకలూరిపేట టిడిపి ఇంచార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. దర్శిలో జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి ఒంగోలు ఎడ్ల బల ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ మంత్రి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని జగన్‌రెడ్డి నాశనం చేసాడన్నారు. రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదన్నారు. తల్లి, చెల్లిని గౌరవించని జగన్ రాష్ట్రంలోని మహిళలకు ఏం న్యాయం చేస్తారన్నారు. గతంలో ఎడ్ల బల ప్రదర్శనలకు కొన్ని అడ్డంకులు ఉండేవని టీడీపీ హయాంలో వాటిని తొలగించడం జరిగిందన్నారు. నాలుగు రోజులు పాటు జరిగిన ఎడ్ల బల ప్రదర్శనలో రెండు లక్షలు మంది రైతులు పాల్గొని ఎడ్ల బల ప్రదర్శనలు చూడటం జరిగిందని, ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన జనసేన నాయకులు గరికపాటి వెంకట్‌ను అభినందించారు.

### దర్శి వైపు రాష్ట్ర ప్రజల చూపు

ఆంధ్రాతో పాటు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన రైతుల చూపు దర్శిపై పడిందని జనసేన నాయకులు అన్నారు. దర్శిలో గత నాలుగు రోజులు నుంచి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ఎడ్ల పందెలతో దర్శికి ముందస్తు సంక్రాంతి వచ్చిందని రైతులు అంటున్నారు. కనీవిని ఎరుగని రీతిలో జాతీయస్థాయిలో ఎడ్ల పందేలు ఏర్పాటు చేసిన గరికపాటి వెంకట్‌ను పలువురు అభినందిస్తున్నారు. పోటీలను తిలకించేందుకు వచ్చిన ప్రేక్షకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

### దర్శికే శోభ తెచ్చిన గరికపాటి: మారెడ్డి శ్రీనివాసరెడ్డి

దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన ఏర్పాటు చేసి దర్శికే శోభ తెచ్చారాని రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. దర్శిలో జరుగుతున్న ఎడ్ల బల ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సంక్రాంతి సంబరాలలో భాగంగా ఎర్పాటు చేసిన ఎడ్ల క్రీడలు అనంతరం రాజకీయ క్రీడ మొదలవుతుందని అన్నారు. టీడీపీ, జనసేన కలయికలో ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని తెలియజేశారు.

### జనసందోహమైన దర్శి

నేల ఈనిందా... నింగి పొంగిందా అన్న రీతిలో ఎడ్ల ప్రదర్శనను తిలకించిటానికి ప్రజలు హాజరయ్యారు. ఎడ్ల బల ప్రదర్శను తిలకించేందుకు భారీ స్థాయిలో మహిళలు, చిన్నారులు, అన్నదాతలు పాల్గొన్నారు. గత నాలుగు రోజులు నుంచి గరికపాటి వెంకట్ జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. నాలుగు సైజ్‌లో ఎడ్ల బల ప్రదర్శన పోటీలను నిర్వహించారు. చివరి రోజు మంగళవారం ఎడ్ల బల ప్రదర్శన తిలగించేందుకు కిక్కిరిసిపోయారు. ఒకానొక సమయంలో అద్దంకి - దర్శి రోడ్డులో కొంతసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది.

### న్యూ కేటగిరిలో విజేత గరికపాటి

దర్శిలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం విజయవంతంగా ముగిశాయి. న్యూ కేటగిరిలో 24 జతలు బల ప్రదర్శనలో పాల్గొన్నాయి. అందులో దర్శి జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఎడ్ల జత ప్రథమస్థానంలో నిలిచాయి. గరికపాటి వెంకట్ ఎడ్ల జత 3995.2 అడుగుల దూరాన్ని లాగి ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నాయి. హైదరాబాద్‌కు చెందిన మేక ప్రతీక ఎడ్ల జత 3934.5 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు. నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొత్తూరు గ్రామా నికి చెందిన బీరం సుబ్రహ్మణ్యేశ్వరరెడ్డికి చెందిన ఎడ్ల జత 3902 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని సాధించాయి. ఎన్.జి.పాడు మండలం ముప్పాళ్ల మద్దిరాలకు చెం దిన పుచ్చకాయల శేషాద్రిచౌదరి ఎడ్ల జత 3900 అడుగులు దూరాన్ని లాగి నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాయి. ప్రకాశం జిల్లా కంభం మండలం దుర్గి గ్రామానికి చెందిన లాయర్ కృష్ణ ఎడ్ల జత 3727 అడుగుల దూరాన్ని లాగి ఐదో స్థానాన్ని దక్కించుకున్నాయి. ప్రకాశం జిల్లా దర్శికి చెందిన గరికపాటి వెంకట్‌కు చెందిన 3700 అడుగుల దూరాన్ని లాగి ఆరో స్థానాన్ని దక్కించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రం గద్వాల్ జిల్లా గట్టం మండలం గొర్లగాన్‌దొడ్డి గ్రామానికి చెందిన కురవ కరెప్పకు చెందిన ఎడ్ల జత 3658 అడుగులు దూరాన్ని లాగి ఏడో స్థానాన్ని దక్కించుకున్నాయి. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పెద్దపులిపాక గ్రామానికి చెందిన గరికపాటి శ్రీధర్‌కు చెందిన ఎడ్ల జత 3300 అడుగులు లాగి ఎనిమిదో స్థానాన్ని దక్కించుకున్నాయి. హైదరాబాద్ కు చెందిన రోహన్‌బాబుకు చెందిన ఎడ్ల జత 3300 అడుగులు లాగి తొమ్మిదో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.







### విజేతలకు బహుమతులు అందించిన గరికపాటి

జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శనలో విజేతలైన ఎడ్ల యజమానులకు బహుమతులను అందచేశారు. మొదటి బహుమతి రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్, రెండో బహుమతి రూ.90 వేలు, మూడో బహుమతి రూ.70 వేలు, నాల్గో బహుమతి రూ.60 వేలు, ఐదో బహుమతి రూ.50 వేలు, ఆరో బహుమతి రూ.40 వేలు, ఏడో బహుమతి రూ.30 వేలు, ఎనిమిదో బహుమతి రూ.20 వేలు నగదు బహుమతిని అందచేసి, ఎడ్ల యజమానులను ఘనంగా సన్మానించారు.





















## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ముఖ్యఅతిథిగా మండల జెసిఎస్ కన్వీనర్ షేక్. మున్నా (డిష్) పాల్గొని మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందించడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ అక్తర్ రసూల్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ఉన్న ఆస్పత్రుల్లో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తారని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఎంఈఓ మాల్యాద్రి, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలి: కోట



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంగన్వాడీలు న్యాయపరమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ నెల రోజుల నుండి చేస్తున్న సమ్మెకు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోటా వెంకటేశ్వరరెడ్డి నైతిక మద్దతుగా సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ జీతాలు పెంచాలని, కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చేస్తున్న అంగన్వాడీలపై ఎస్మా వంటి నిరంకుశ , అప్రజాస్వామిక చట్టాలు ప్రయోగించడం అక్రమంఅన్నారు. ప్రస్తుత సమయంలో రానున్న ఎన్నికల్లో లక్షలాది కుటుంబాలు ఓట్లు ప్రభావాన్ని చూపుతాయని వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ప్రస్తుతం సమ్మె చేస్తున్న అంగన్వాడీలు మున్సిపల్ కార్మికులు ఆశా వర్కర్ అధిక శాతం అట్టడుగు వర్గాలను నుండి వచ్చిన వారే వీరి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ తక్షణమే పరిష్కరించాలని వెంకటేశ్వర రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిరాహారదీక్ష చేస్తున్న టి రమాదేవి, పి లత, ఎం సులోచన, బ్యూల ఇంకా ఈ శైలజ ,వసంత, సీతామాలక్ష్మి, గీత, లతోపాటు సిఐటియు నాయకులు మజుందార్, బిటి రెడ్డి ,శరత్ తదితరులు ఉన్నారు.

## హై వెన్డ్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు



కర్లపాలెం ,మేజర్ న్యూస్.కర్లపాలెం హై వెన్డ్ హైస్కూల్లో విద్యార్థులు చేసిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతిని పురస్కరించుకుని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో వేడుకలలో పాల్గొన్నారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సాయి మహేంద్ర బాబు ,డైరెక్టర్ చాందిని లు విద్యార్థులకు ముగ్గులు ,గాలి పటాల పోటీలు నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో భోగి మంటలతో సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. విద్యా ర్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ,సంప్రదాయబద్ధంగా బాల బాలికలు ధరించిన వేష ధారణలు ,హరిదాసు వేషధారణలో కీర్తన లు విశేషంగా ఆకట్టు కున్నాయి.ఈ కార్యక్రమంలో పి ఈ టి గోపిచంద్ ,షర్మిల బేగం ,రఫీ ,ఆషాభి ,నేహా ,అనిత ,సుమలత ,స్వప్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సంస్థ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన అన్నా రాంబాబు



కంభం, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కాటమల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ షెడ్యూ ల్డ్ కులాల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్య క్షులు కాటమల చెన్నకేశవరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి ముందుకు తీసుకుని వెళ్తున్నాడు. కాటమల చెన్నకేశవరావు ఒక దళిత సంఘాలకే కాకుండా కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికి పేద పిల్లలు చదువుకునే పాఠశాలలో, హాస్టల్లో ఎవరైనా ఏదైనా ఇబ్బంది పడితే వారి సమస్యలు వెంటనే పరిష్కరించేవాడు. అటువంటి మంచి స్వభావం కల వ్యక్తి కాటమల చెన్నకేశవరావు అంబేద్కర్ అంటే ఒక కులానికి చెందిన వ్యక్తి కాదు బడుగు బలహీన వర్గాల వారికోసం ఎంతగానో కృషిచేసి వారికి ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చిన ఒకే ఒక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అటువంటి వ్యక్తిని కులాలకు అంటగట్టడం తప్పు అని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ అంటే అందరివాడు అని గిద్ద లూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాం బాబు, పల్నాటి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ రంగారావు, కంభం సీఐ రాజేష్, బేస్తవారిపేట ఎస్సై నరసింహ, షెడ్యూ ల్డ్ కులాల సంరక్షణ సంస్థ తెలంగాణ అధ్యక్షులు సుదర్శన్ బాబు, జాతీయ అధ్యక్షులు నాగేశ్వర రావు, కంభం మండల ప్రజాపరిషత్ అధికారి ప్రసాద్, కంభం సర్పంచ్ పలనాటి బోడయ్య, కందులాపురం సర్పంచ్ తిరుపతమ్మ, పాల్గొన్నారు.

## 125 అడుగుల ఎత్తు గల అంబేద్కర్ గారి విగ్రహాన్ని నిర్మించిన సిఎం జగన్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: జనవరి 19వ తారీఖు న విజయవాడలో నిర్మించినటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 125 అడుగుల విగ్రహాన్ని గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి చేతులమీదుగా ప్రజలకు అంకితం చేస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి జన భగీరథ్ సభలలో భాగంగా మంగళవారం కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం , కొత్త నందాయ పాలెం గ్రామాలలో జరిగిన సభలలో పాల్గొని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి గొప్పదనం గురించి అదేవిధంగా వారు భారత దేశానికి చేసిన సేవలు గురించి ప్రజలకు ఆ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు ,బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు వివరిం చారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ ఆ మహనీయుడిని స్మరించుకోవటానికి విజయవాడ నడిబొడ్డులో 125 అడుగుల ఎత్తు గల విగ్రహాన్ని నిర్మించి ఆంధ్ర జాతి ప్రజలకు అంకితం ఇవ్వబోతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందనీయులని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయ మార్గంలో నడిచే విధంగా ఎంపీటీసీ తాండ్ర ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించే రోజుని ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రజలు పండుగ లాగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ స్మరించుకుని జోహార్లు అర్పించారు. ఎంపీటీసీ తాండ్ర గ్రామాలలో నూతనంగా మంజూరు కాబడిన వితంతువులకు, వికలాంగులకు ,వృద్ధులకు పెన్షన్ లు అందజేశారు.

## ప్రభుత్వం పి ఆర్ సి, డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలి,ఐ ఆర్ ప్రకటించాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎన్జీవో హోమ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు వై వి. నరసింహారావు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంఘ అధ్యక్షులు పి.ఎస్. ఎస్. ఎన్. పి. శాస్త్రి సభలో మాట్లాడుతూ రావలసిన పి ఆర్ సి, డి ఎ బకాయిలు వెంటనే చెల్లించాలని, పి ఆర్ సి, ఐఆర్ ప్రకటించాలని, అడిషనల్ క్వాంటం పెన్షన్ ఏడు శాతం నుండి పది శాతం వరకు 12 శాతం నుండి 15 శాతం వరకు తిరిగి పెంచాలని కోరారు. మరో ముఖ్య అతిథి జిల్లా ట్రెజరీ ఆఫీసర్ ఆర్. శివకామేశ్వరి మాట్లాడుతూ పెన్షనర్స సమస్యలను పరిష్కరిస్తాననిహామీ ఇచ్చారు. సీనియర్ పెన్షనర్లను దుష్యాలువ,మెమొంటోలతో తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు ఏకాంబరేశ్వర రావు, బత్తుల బ్రహ్మారెడ్డి చీరాల యూనిట్ అధ్యక్షులు, వి. బ్రహ్మం బాపట్ల జిల్లా సీనియర్ సిటిజన్ అధ్యక్షులు, ఎన్. సిద్దయ్య జిల్లా సెక్రెటరీ. సీనియర్ పెన్షనర్స్ సన్మాన గ్రహీతలు : మనలి. శ్రీనివాసరావు, బండి.ఆంజనేయులు, వి.వెంకటేశ్వర ఆచారి, ఉప్పాల సుబ్బారావు, జొన్నలగడ్డ సాధు హెర్బర్ట్, సి.హెచ్. రామశర్మలను ఘనంగా సత్కరించారు.

## బిల్ కిస్ బానో కేసు సుప్రీమ్ కోర్టు తీర్పుపై హర్షం



మార్కాపురం, మేజర్‌న్యూస్: భారత సుప్రీంకోర్టు బిల్ కిస్ బానో కేసుపై తీర్పునిస్తూ ఆ కేసులో ముద్దాయిలైన 11 మంది విడుదల అవటానికి కారణమైన గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. న్యాయమూర్తులైన జస్టిస్ నాగరత్నమ్మ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ల సుప్రీంకోర్టు బెంచ్ రెండు వారాలలోగా 11 మంది ముద్దాయిలను విడుదల అయిన జైలు అధికారుల ముందు లొంగిపోవాల్సిందిగా ఆదేశాలిచ్చింది. ఈ తీర్పుకు మార్కాపురం ప్రజాసంఘాలు స్థానిక కోర్ట్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపియమ్ నాయకులు సోమయ్య మాట్లాడుతూ తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు, తనకు లేని అధికారాలను ఉపయోగించుకుని బిల్ కిస్ కేసులో ముద్దాయిలకు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం రెమిషన్ వచ్చేట్లు చేయటాన్ని తప్పు పట్టిన దృష్ట్యా, తక్షణమే గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం రాజీనామా చేయాలని,రేపిస్టులను బహిరంగంగా ఉరితీయాలని, ప్రజాసంఘాల ఐక్యవేదిక సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందె నాసయ్య, ఖాసిం, యమ్.పి.జే నాయకులు అబ్దుల్ రజాక్, జెఐహెచ్ నాయకులు అష్రఫ్ అలీ, సికిందర్, ఆప్ నాయకులు సుదర్శన్, పాస్ నాయకులు నారాయణ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజి రాజు, సిఐటియు నాయకులు పందిటి రూబెన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు జంకె ఘన నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర నేటికి ఐదు ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించిన ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నళ్ళబోతుల కొండయ్య, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## కమల కాన్సెప్ట్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కమల కాన్సెప్ట్ స్కూల్ మార్కపురం నందు సంక్రాంతి సంబరాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరెస్పాండెంట్ పి.పవన్ కుమార్, ప్రధానోపాధ్యాయులు యమ్.పి.పుల్లయ్య అధ్యక్షత వహించి సంక్రాంతి పండుగ విశిష్టతను గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్ధులు హరిదాసు, జంగమ దేవర, రైతు వేషాలు, గోదా దేవి, గంగిరెద్దుల వారి వేషాలతో అందరినీ అలరించారు. తదనంతరం అన్నమయ్య సంకీర్తనలలోని గొబ్బిల్లమ్మ, గొబ్బిల్లు అనే పాటలు పాడి, నృత్యాలతో అలరించారు. తరువాత భాగంలో బొమ్మల కొలువు చక్కగా అమర్చి ముత్తైదులకు తాంబూలం ఇచ్చారు.

**మాంటిసోరి స్కూల్‌లో...**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాంటిస్సోరి స్కూల్ నుండి ఘనంగా ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి.ప్రకాష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 9వ తరగతి విద్యార్థులు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. విజేతలను కరస్పాండెంట్ శబరినాథ్ అభినందించారు. పాఠశాల చైర్మన్ ప్రకాష్ బాబు ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులపై భోగి పండ్లు పోసి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నూరుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ నరేష్ బాబు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో టాటా కంపెనీకి చెందిన తనిష్క్ గోల్డ్ షోరూమ్ వారి సిబ్బందిచే మెగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని రెడ్ క్రాస్ చైర్మన్ మాంటిస్సోరి ప్రకాష్ ప్రారంభించారు.

## గ్రామ రెవెన్యూ సహాయకులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి

**- జిల్లా అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు**

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి సిఐటియు కార్యాలయంలో మంగళవారం కనిగిరి నియోజకవర్గం విఆర్ఎల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కే.మాల్యాద్రి అధ్యక్షత వహించారు. సమావేశంలో సంఘ జిల్లా అధ్యక్షులు ఓర్సు ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ వీఆర్ఏలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



తెలంగాణ తరహాలో పే స్కేలు అమలు చేయాలని, గ్రాడ్యుటీ ఫైల్స్ వెంటనే పరిష్కారం చేయాలని, అర్హులైన వారందరికీ వీఆర్వో ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని, అధికారుల వేధింపులు ఆపాలని కోరారు. వీఆర్ఏ సమస్యల వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘ గౌరవ అధ్యక్షులు గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ వీఆర్ఏలు గ్రామస్థాయిలో రెవెన్యూ డిపార్ట్మెంట్లో పనిచేస్తారని వీరి సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జనవిజ్ఞాన వేదిక కనిగిరి పట్టణ కార్యదర్శి జీవీ శ్రీనివాసరెడ్డి, విఆర్ఏ నాయకులు ఖాజా రసూల్, రామలింగయ్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతిఒక్కరికి వైద్యసేవలు



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యంపిడిఓ రామచంద్రరావు అన్నారు. రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం మండలంలోని చెన్నపునాయునిపల్లె,సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రతిఒక్కరికీ వైద్యపరీక్షలు నిర్వహించి ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టి గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ప్రముఖ వైద్యనిపుణులచే వైద్యపరీక్షలు కార్పొరేటుస్థాయిలో నిర్వహించి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారని ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని అన్నారు. అనంతరం పలువురికి వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ రామచంద్రరావు, వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ హెూమద్యుతి, డాక్టర్ మహేష్, హ్యూమన్ రైట్స్ డాక్టర్ షేక్ గౌస్ బాషా, ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## 12 నుండి కె.యస్.రాయల్ మెగా క్రికెట్ టోర్నమెంట్

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కెయస్ రాయల్ యస్వీప్రసాద్ అభిమానుల అధ్వర్యంలో ఈనెల 12వ తేది నుండి ప్రకాశం నెల్లూరు కడప మూడుజిల్లాల స్థాయిలో మెగాక్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పోటీలను కనిగిరి మాజీశాసనసభ్యులు కదిరిబాబురావు ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమబహుమతి దాత మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు రూ.50,116లు, రెండవ బహుమతి దాత జడ్పీటిసి మేకల శ్రీనివాసులు యాదవ్ రూ.30,116లు, మూడవ బహుమతి దాత అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి రూ.20,116 లు, నాలుగవ బహుమతి దాత మన్నేపల్లి శ్రీనివాసులు రూ.10,116లు అందజేయగా మ్యాన్ ఆఫ్ దిమ్యాచ్ షీల్డ్ బొబ్బూరి శ్రీనివాసులు జ్ఞాపకార్థం బొబ్బూరి రమేష్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ తోట అశోక్ నాయుడు అందజేస్తున్నారు. టోర్నమెంట్ షీల్డ్ దాత సంగిశెట్టిశ్రీనివాసులు, మంచినీటి దాత మన్నేపల్లి రవికుమార్, బెస్ట్ ఫీల్డింగ్ దాత జానపాటి రాజా, బెస్ట్ బ్యాట్స్ మెన్ దాత తిరుమలశెట్టి కిరణ్ కుమార్, బెస్ట్ బౌలింగ్ దాత బోయెళ్ళ ఆదిరెడ్డి సహకారంతో అందిస్తున్నట్లు టోర్నమెంట్ నందు పాల్గొను జట్లు ఈనెల 11వ తేది సాయంత్రం 1000 రూపాయలు ఎంట్రీఫీజు చెల్లించి నమోదు చేసుకునగలరని పూర్తి వివరములకు ఫోన్ నెంబర్లు 8074900029, 8008770500, 7569905542, 9848365287, 9440224770, 9347142615 నెంబర్లను సంప్రదించగలరు. ఎంట్రీఫీజు చెల్లింపు 9848084818 నెంబరుకు ఫోన్ పే చేయగలరని టోర్నమెంట్ విజయవంతానికి క్రీడాకారులు, క్రీడాఅభిమానులు సహకరించగలరని కెయస్ రాయల్ ఎస్వీప్రసాద్ టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.

# విజయ సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు

**- వైసీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నేతలు**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: బడుగు, బలహీన వర్గాలు, పేదల జీవితాలు మెరుగుపడేలా ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్.డి. రామకృష్ణ గార్లు అన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్ర ముగిసి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు ఆదేశాల మేరకు మంగళవారం గిద్దలూరు పట్టణంలోని వైఎస్సార్ సెంటర్‌లో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పలువురు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాచర్ల రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్, పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టడానికి తోడ్పడినటువంటి పాదయాత్రను ముఖ్య మంత్రి జగనన్న ముగించుకొని 5 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ప్రజా సంకల్పయాత్రలో అన్ని వర్గాలను పలకరించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి.. ముఖ్యమంత్రి అయ్యాక 'నవరత్నాలతో' పేద, మద్య తరగతి వర్గాలకు అండగా నిలిచారు. పేదల కన్నీళ్లు తుడిచి సీఎం జగన్ వారి గుండెల్లో నిలిచారు. నవరత్నాలు పథకాలు కాకుండా పాదయాత్ర లో ప్రజల నుండి తెలుసుకున్న కష్టాలను తెలుసుకొని వాటిని పరిష్కరించారన్నారు. చేసిన మంచి పనులను ప్రజలకు వివరించే విధంగా సామాజిక సాధికార యాత్రలో భాగంగా పలువురు నాయకులు రాష్ట్ర మొత్తం పర్యటిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రము లో ముఖ్య మంత్రి గా జగనన్న, గిద్దలూరు నియోజకవర్గ





ఎమ్మెల్యేగా అన్నా రాంబాబుదే గెలుపు తధ్యమని పలువురు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వైసీపీ ప్రభుత్వంకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిలర్లలో క్కురమేష్, మానం బాల్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్ద ర్ల శ్రీను, డాక్టర్ నరసింహారెడ్డి, కటారు రాజా అరుణ్ కుమార్ యాదవ్, కంచర్ల, కోటయ్య, బాల చెన్నయ్య , కో - ఆప్షన్ సభ్యులు ఫేక్ మస్తాన్ వలి మొదలగువారు, గిద్దలూరు పట్టణ, మండలం కన్వీనర్‌లు, కమిటీ సభ్యులు జేసీయస్ ఇంచార్జ్‌లు, పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

## డివిజన్‌లోని అటవీ శాఖ ఉద్యోగులకు క్రీడా సమావేశం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: డివిజన్లోని అటల్ శాఖ ఉద్యో గులకు క్రీడ సమావేశం నాగార్జున సాగర్ టైగర్ పరిధిలోని గిద్దలూరు, నంద్యాల, మార్కాపురం, ఆత్మ కూరు, అటవీ డివిజన్‌లోని అటవీ ఉద్యోగులకు క్రీడా సమావేశం 2024 నంద్యాల నందు ఫీల్డ్ డైరెక్టర్(ఎన్ఎస్ఆర్‌టి) బిఎన్ఎన్ మూర్తి ఐఎఫ్ఎస్సి ఆధ్వర్యంలో జరిగినది.ఈ క్రీడలను రెండు రోజుల పాటు నిర్వహించారు.వాలీబాల్,క్రికెట్, కబడ్డీ,మరియు ఇండోర్ గేమ్స్, ట్రాక్ విభాగాలు నిర్వహించారు. వాలీబాల్, చెస్ విభాగాలలో గిద్దలూరు అటవీశాఖ సిబ్బంది మొదటి బహుమతి గెలుపొందారు.

## కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల పశు వైద్య శిబిరం



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా ఆరవరోజు మంగళవారం కోవిలంపాడు పంచాయితీలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగావైద్యశిభిరాన్ని పంచాయితీ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి, డీన్ డాక్టర్ ఎన్.త్రిమూర్తులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ విద్యను అభ్యసించిన విద్యార్థులకు గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించడానికి జాతీయ సేవాపథకం కింద వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అందులో భాగంగా పశు వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని ప్రజలు విద్యార్థులకు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈసందర్భంగా పశు వైద్యసిబ్బంది గ్రామంలోని పశువులకు టీకాలు మందులు వేశారు. ఈకార్యక్రమాన్ని కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఇంచార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్.ఎస్ జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ ఎన్.త్రిమూర్తులు, సర్పంచ్ షేక్ బుజ్జి, ప్రోగ్రాం ఆర్గనైజర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యస్.జనార్ధన్, పశువైద్య సిబ్బంది అమృత, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలో ఉగ్ర

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని పాపాయపల్లి గ్రామములోని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమముకు టీడీపి జనసేన ఆహ్వానం మేరకు టీడీపి పార్టీ కనిగిరి నియోజక వర్గ ఇంఛార్జి ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి రహిముల్లా, ప్రోగ్రామ్ కమిటీ జిల్లా



కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్ వెలిగండ్ల మండల అధ్యక్షులు ప్రవీణ్, హెచ్‌యంపాడు మండల అధ్యక్షులు వెంకట్రావు, కనిగిరి మండల అధ్యక్షులు రమేష్, జనసేన , టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ సుపరిపాలనపై సంబరాలు

**- ఎంపీపీ గుమ్మా పద్మజ**

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నటరాజ్ సెంటర్ నందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో పాదయాత్ర చేసి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్యకర్తలుసంబరాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించగా మొదటగా దివంగత



నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యకర్తలు ఏర్పాటు చేసినటు వంటి కేకులుమండల పరిషత్ అధ్యక్షురాలు గుమ్మా పద్మజ కార్యకర్తలు కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుమ్మా పద్మజ మాట్లాడుతూ తెలుగు బలహీన వర్గాల ఆశజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆమె అన్నారు. ఎన్నో కష్టనష్టాలకు తట్టుకొని ప్రజల కొరకు సుదీర్ఘ పాదయాత్ర 3648 కిలోమీటర్లు చేసి అన్ని ప్రాంతాలలో తిరుగుతూ అన్నీ ప్రాంతాల యొక్క స్థానిక సమస్యలను తెలుసుకొని వాటన్నింటిని చిత్తశుద్ధితో పరిష్కారం కొరకు వివిధ రకాల పథకాలను అమలుపరచి నూటికి నూరు శాతం అమలుపరిచిన ఘనుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అదేవిధంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజలకు దాదాపు 98 శాతం హామీలను నెరవేర్చిన ధీరుడు మన ముఖ్యమంత్రి అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, ఎక్కండి మల్లారెడ్డి, గుండారెడ్డి రమణారెడ్డి, ఎక్కండి వీరనారాయణరెడ్డి, పల్ల మల్లికార్జున, వంటేరు రమణయ్య, అల్లు ఆంజనేయ రెడ్డి, నాగేందర్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ వెన్నా బ్రహ్మానందరెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు నాగయ్య, కార్యకర్తలు, నాయకులు పలువురు పాల్గొన్నారు.

## 'రైతుకు ఉరి - ఇరిగేషన్ బలి' అనే అంశంపై ఉగ్ర సమావేశం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రైతు కు ఉరి -ఇరిగేషన్ బలి' అనే అంశంపై రాష్ట్ర పార్టీ సూచన మేరకు పార్టీ ఇంచార్జి డా.ముక్కు ఉగ్ర నర్సింహా రెడ్డి అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ



కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గవద్దకట్ల హరికృష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, పార్టీ ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య, క్లస్టర్ ఇంచార్జి కారేంపూడి వెంకటేశ్వర్లు, మండల పార్టీ నాయకులు కొండూ విజయభాస్కర్ రెడ్డి మండల పార్టీ అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి, కీసరి రమణారెడ్డి, ముక్కు కోటిరెడ్డి, సుబ్రహ్మణ్యం, బొబ్బా నాగ భూపాల్ రెడ్డి, ఖాజా, ఐటీడీపి నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కి అంగన్వాడీలు వినతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడీల నిరవధిక సమ్మెపై ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీల సమ్మెకు సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు వారి సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ అంగన్వాడి సమ్మెపై ఎమర్జెన్సీ సేవగా విధిస్తూ తెచ్చిన ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని ఇలాంటి చేస్తూ ఈరోజు స్థానిక సిఐటియు కార్యాలయం నుండి గిద్దలూరు ఎమ్మార్వో కార్యాలయం దగ్గరకు ర్యాలీ చేసి ధర్నా చేసి అనంతరం గిద్దలూరు ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం



జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్లు వారి సమస్యలపై సమ్మె చేస్తుంటే సమస్యలు పరిష్కరించకుండా ఆ సమ్మెను విచ్ఛిన్నం చేసే పద్ధతిలో ఎమర్జెన్సీ సేవలు కింద పరిగణించి యస్మా లాంటి చట్టాలు ఉపయోగించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఎస్మా లాంటి చట్టాలు ఉపయోగిస్తే కార్మిక వర్గం ఐక్యంగా రాష్ట్ర బంద్ కూడా సిద్ధమేనని అన్నారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు జి.పద్మ, బి.నరసింహులు, సిఐటియు రాచర్ల మండల నాయకులు డి.థామస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగయ్య, ఎం.మురళి, యూనియన్ నాయకులు ఎస్కే ఫాతిమా, రూతమ్మ, స్వచ్ఛభారత్ కార్మిక సంఘం నాయకులు జి.ఆనందరావు, మధ్యాహ్న భోజనం కార్మిక సంఘం నాయకులు ఎన్.లక్ష్మీదేవి, ఏ.కుమారి, నర్సమ్మ, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు పి .శ్రీనివాసులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు డి.స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## 29వ రోజుకు చేరిన అంగన్వాడీ సమ్మె

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగన్వాడీలపై విధించిన యస్మాను తక్షణమే రద్దు చేయాలని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని మాకు న్యాయం చేయండి అనికోరుతూ మంగళవారం 29వ రోజు వెలిగండ్ల అంగనవాడి ప్రాజెక్టు కార్యాలయం నందు ఉరితాల్లతో ఉరి వేసుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈయన అధ్యక్షురాలు ఎక్కంటి రాధమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న అబద్దాలకు అంతులేకుండా పోయిందని యస్మాప్రయోగించిన అంగన్వాడీలు భయపడే ప్రసక్తి లేదని, మా బాధలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రభుత్వం అర్థం చేసుకొని మాకు సహకరించాలని వారన్నారు. చర్చలు అని పిలిచి నాలుగు సార్లు విఫలంచేశారని మరలా షోకాజ్ నోటీసులు ఇవ్వటం తగదని, వచ్చేది ఎన్నికలు మూమెంట్ అని ఎన్నికల దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించు



కోవాల్సి వస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, ముక్కు మహాలక్ష్మమ్మ, సోం వెంకట శ్రీలక్ష్మి, అనురాధ, వెంకట లక్షమ్మ, రెడ్డమ్మ తిరుపతమ్మ, సువర్ణ, రూతు, స్వప్న, సుధారాణి, సరస్వతి, ఆదిలక్షమ్మ, పెద్దక్క, సిహెచ్ రాఫియా, వీరితోపాటు వర్కర్స్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

కనిగిరి, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కాశిరెడ్డి కాలనీ 7వ సచివాలయంలో ఏర్పాటు చేసిన సామాజిక సమతా సంకల్పం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ హాజరయ్యారు. సచివాలయములో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉద్యోగులు,ప్రజలు అంబేద్కర్ బాటలో పయనించాలని సంతకాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కిం దని అన్నారు.సచివాలయం స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి అడుగులోనూ సామాజిక న్యాయం నినాదం వినిపించాలని ఆయన అన్నారు. విజయవాడ స్వరాజ్ మైదా నంలో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19 న సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించడం జరుగుతుంది కనుక ప్రతి సచివాలయం నుండి 5 మందిని 19న జరిగే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ సునీల్ కుమార్, సచివాలయం సిబ్బంది, వార్డు వాలంటీర్స్, ప్రజలు పాల్గొన్నారు.



## అంగన్వాడీల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలకు పరిష్కారం కోరుతూ కనిగిరి పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన నిరసన సోమవారం 29వ రోజుకు చేరుకుంది. పట్టణంలో ర్యాలీ చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసికేశవరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అంగన్వాడీల వేతనాల పెంపుదలతో పాటు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని మరిచిపోవడం సరికాదని వెంటనే హామీలు అమలు చేయాలన్నారు. అంగన్వాడీల సమస్యలు పట్టని వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు. నిరంకుశ ధోరణి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ



వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్.సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సౌందర్య,రామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, ఐద్వా నాయకులు ఎస్కే బషీర, శాంత కుమారి, ప్రసన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ రహదారిలోని కాకాని పాలెం జిల్లా పరిషత్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్



సింగరకొండ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ మాట్లాడుతూ కొత్తమాసు చంద్రశేఖర రావు సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ మోడల్ పేపర్లను విద్యార్థులు వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రోటరీ సభ్యులకు, దాత కొత్తమాసు చంద్రశేఖర రావుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురవయ్య మరియు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చప్పిడి వీరయ్య, మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రావు, కోశాధికారి కొల్లా భువనేశ్వరి, మలాది శ్రీనివాసరావు, దేవ పాలన, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీల పట్ల మొండి వైఖరి విడనాడాలి

కారంచేడు, మేజర్ న్యూస్: ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల చూపుతున్న మొండి వైఖరిని విడనాడాలని మండల అంగన్‌వాడీ కార్యకర్తలు హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాల కూడలి వద్ద మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు సమూహామై 29వ రోజు సమ్మెను కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ మాట ఇచ్చిన




ముఖ్యమంత్రి జగనన్న మాట తప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ వేతనం మాకొద్దు అని కనీస వేతనం ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. మా న్యాయపరమైన సమస్యలను పరిష్క రించేంత వరకు నిరవధిక సమ్మె చేస్తూనే ఉంటామని అంగనవాడీ కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ నిధులతో నూతన భవనం



చీరాల రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్రీయ ఉచితార్ శిక్షా అభిమాన్ నిధులతో నూతనంగా నిర్మించిన నూతన భవనాన్ని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి ప్రారంభించారు. స్థానిక విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో మంగళవారం నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా కరణం బలరాం కృష్ణమూర్తి హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ రూసా(రాష్ట్రీయ ఉచితార్ శిక్షా అభిమాన్) నిధులు 2కోట్లు వెచ్చించి విద్యార్థులకు సాంకేతికపరమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు నూతన భవన నిర్మాణం జరిగిందన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రశంసించారు. నూతనంగా ఏర్పాటు చేసిన భవనంలో విద్యార్థులకు ప్రభుత్వం సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ రంగానికి సంబంధించి యంత్ర సామాగ్రిని సమకూరుస్తుందని సూచించారు. ఈ కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ అడ్డగడ్డ వేణుగోపాల్, సెక్రటరీ వేణుగోపాల్, విశ్రాంత ప్రిన్సిపాల్ మన్నేపల్లి బ్రహ్మయ్య, కళాశాల కమిటీ సభ్యులు వేణుగోపాల్, బాబాజీరావు, తహశీల్దార్ జి ప్రభాకర్, వైద్యుడు డాక్టర్ వెంకటేశ్వరప్రసాద్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కాంట్రాకర్టర్ సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ నాయకుల అక్రమ నిర్భంధం

చీరాల, మేజర్ న్యూస్: తమ సమస్యలను పరిష్కరించమని శాంతియుత ధర్నాకు వెళుతున్న యూటీఎఫ్ నాయకులను పోలీసులు అక్రమంగా నిర్భందించారు. విజయవాడలో ఈ నెల 9 మరియు 10 తేదీలలో తమకు రావల్సిన ఆర్థిక సంబంధ మైన బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ధర్నా కార్యక్రమానికి హాజరవుతున్న యూటీఎఫ్ నాయకులను మంగళవారం పోలీసులు నిర్భంధించారు. ఈ సందర్భంగా పోలీసుల నిర్భంధంలో ఉన్న యూటీఎఫ్ నాయకులు



మాట్లాడుతూ యూటీఎఫ్ పిలుపు మేరకు 36గంటల ధర్నా కార్యక్రమానికి విజయవాడ వెళుతున్న మమ్మి పోలీసులు నిర్భంధించారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ పాపారావు, ఎం శ్రీనివాసరావు తదితర యూటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో సంక్రాంతి వేడుకలు

కందుకూరు, మేజర్‌న్యూస్: సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ముగ్గుల పోటీలు. గాలిపటాలు ఎగరవేయటం, పొంగళ్ళు,భోగి మంటలు వేశారు,



విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషధారణలతో చక్కగా అలరించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు అందరికీ పాఠశాల కరస్పాండెంట్ జి రామారావు, ముఖ్యఅతిథి కృష్ణ కుమార్ , ప్రధానోపాధ్యాయులు హరి బాబు బహుమతి ప్రధానం చేశారు .తదనంతరం పాఠశాల సిబ్బందికి విద్యార్థులకు, విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 50 కుటుంబాలు టిడిపిలో చేరిక

**- టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**



పామూరు, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న అరాచకాలు సమాజానికి మంచిది కాదని గుర్తించి టిడిపిలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. తిరగలదిన్నె టిడిపి ఇన్చార్జ్ ఆవుల రమణమ్మ ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో మంగళవారం పట్టణంలోని శేషమహల్ కాంప్లెక్స్ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉగ్ర సమక్షంలో 50 కుటుంబాలు వైసిపి వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు.టిడిపికి చెందిన ప్రతి కార్యకర్త చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేవరకు బాధ్యతగా పనిచేస్తూ ముందుకు సాగాలన్నారు. టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రా కదలి రా ఎన్నికల శంఖారావం రాష్ట్రంలోనే మొదటగా ఒంగోలు పార్లమెంటు పరిధిలోని కనిగిరిలో ఎన్నికల బహిరంగ సభ ఏర్పాటు చేయడం రా కదిలి రా అనే పేరుతో మొదటగా పామూరు నుంచి చేరికలు మొదలవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సయ్యద్ అమీర్ బాబు, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి,షేక్. గౌస్ బాషా, పందిటి హరీష్, ఓరుగంటి సుబ్బమ్మ,గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), ఆవుల రమణమ్మ,పిస్ రంతుల్లా,ఉప్పలపాటి హరిబాబు, మన్నే నరసింహులు, పాలపర్తి వెంకటేశ్వర్లు, అరెకొండ హరిప్రసాద్,ఖాజా రసూల్, హజరత్, మండ్ల రమణయ్య, శేషం మోషే, దంతుల శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయం అంబేద్కర్ భావజాలం: సబ్ కలెక్టర్ విధ్యాదరి



కందుకూరు, మేజర్‌న్యూస్: అంబేద్కర్ భావజాలం ఆదర్శనీయమనీ ఆచరణీయం అని సబ్ కలెక్టర్ విధ్యాదరి అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన అంబేద్కర్ సామాజిక న్యాయ సంవిధానం కార్యక్రమం లో భాగంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఎన్నో ఆటంకాలను అధిగమించి చదువుకొని భారత దేశ రాజ్యాంగ రూపకర్త గా ఎదిగారని అన్నారు. భారత రత్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ సందర్భంగా చర్చా కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో సాహిత్య సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ముప్పవరపు కిషోర్, కళ్యాణ భారతి అధ్యక్షుడు వి.వి.శేషయ్య,అన్నమయ్య కళా సమితి అధ్యక్షుడు ఇనకొల్లు మస్తానయ్య, మంచుపాగ కవి ఉమ్మడి శెట్టి నాగేశ్వరరావు,కవి సూరపోగు సహజానందం కవితా గానం చేశారు పొనుగోటి ప్రభాకర్ అలంకార విజయకుమార్, నూతలపాటి రామారావు,నూకతోటి వరమ్మ అంబేద్కర్ పై పాటలు ఆలపించారు. పంది నరశింహం డప్పు వాయిస్తూ వీనుల విందైన సంగీతం అందించారు. అంబేద్కర్ జీవితం సామాజిక న్యాయం అంశంపై ఉపాసకులు గాండ్లహరిప్రసాద్, గేరాచిరంజీవి, షేక్ అబ్దుల్లా పాలేటి సుచరిత, గోపనబోయిన నర్సయ్య, చనమాల కోటేశ్వరరావు,షేక్ రిజ్వాన్ తలారి ప్రసన్న కుమారి, రేణమాల అయ్యన్న, బిరుదుల సంధ్యారాణి తదితరులు తమ సందేశాలను అందించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అంబేద్కర్ జీవిత చరిత్ర పై ప్రదర్శించిన నృత్య రూపకం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది.ముందుగా టిఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థినిల వందేమాతరం ప్రార్థనా గీతం తో సభ ప్రారంభం అయ్యింది. ఈకార్యక్రమం డీఎల్ డిఓ, కమిషనర్ మనోహర్, ఎంపీడీవో విజయశేఖర్ మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మహీధరరెడ్డి చేతులు మీదుగా బుద్ధ భూమి మాస పత్రిక ఆవిష్కరణ

కందుకూరు,మేజర్‌న్యూస్: మానవీయ విలువలు ప్రబోధించిన బోధిసత్వ బుద్ధుని బోధనలు ప్రచురించిన బుద్ధ భూమి పత్రిక ఆవిష్కరణ చేయడం ఆనందకరమని ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి అన్నారు. మానవాళికి మంచి మార్గం చూపిన బౌద్ధం ఆచరణీయం నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో' బుద్ధభూమి జనవరి సంచికను ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో ఉపాసక గాండ్లహరిప్రసాద్, జాషువా సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్, ఎ.ఎ.డి మాజీ అధ్యక్షుడు గేరా చిరంజీవి, క్రిస్టియన్ విభాగం జిల్లా జనరల్ సెక్రటరీ గోపనబోయిన నరసయ్య, నాయీ బ్రాహ్మణ రాష్ట్ర కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు చనమాల కోటేశ్వరరావు, టి.కె మ్యూజికల్ ఆర్గనైజర్ షేక్ యూసుఫ్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఐదు వసంతాల ప్రజాసంకల్ప యాత్ర వేడుకలు





పొదిలి,మేజర్‌న్యూస్ : ప్రజా సంకల్ప యాత్ర ఐదవ వసంతాల వేడుకలు వైసీపీ పట్టణ కన్వీనర్ నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మార్కాపురం ఎమ్మెల్యే కేపి.నాగార్జునరెడ్డి ఆదేశాల మేరకు కొత్తూరులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్.జగన్‌మోహనరెడ్డి ప్రజల కష్టాలు కళ్ళారా చూశారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కష్టాలను, సమస్యలను తీర్చి పేదల గుండెల్లో అభిమానం సంపాదించుకున్నారని నూర్జహాన్ కొనియాడారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సమస్యలు తీర్చకపోతే ఉధృతంగా సమ్మె

కందుకూరు, మేజర్‌న్యూస్: గత ఏడు రోజుల నుండి మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె ఉధృతం చేసి అయినా పరిష్కరించు కుంటామని ఏఐటియుసి, సిఐటియు నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్లో మున్సిపల్ కార్మికులు సమ్మెను కొనసాగించారు. సమ్మె అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. ఈ సమ్మెలో పాల్గొన్న నియోజకవర్గ కార్యదర్శి



బూసి సురేష్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేస్తామని పలుదపాలుగా చర్చలకు పిలిపించి పరిష్కారం చేయకపోవడం సరికాదన్నారు. మున్సిపల్ కార్మికులకు జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నా వాటిని జగన్ ప్రభుత్వం అమలు చేయకపోవడం ఎంత వరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వై.ఆనంద మోహన్, మురళి, సిఐటియు నాయకులు ఎస్.ఏ గౌస్, పవన్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాకుమాని రవణమ్మ, పులి నాగేశ్వరరావు, మెండా మహేంద్ర, సిఐటియు మున్సిపల్ నాయకులు శేషమ్మ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ ఆక్స్‌ఫర్డ్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

కందుకూరు,మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డులో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ నందు మంగళవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు



హరిదాసు,గంగిరెద్దు తదితర వేషధారణలతో ప్రాంగణంలో అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయానికి రైతులు ధాన్యపు రాశులతో సుఖ సంతోషాలతో ఉంటారని అందరూ ఈ సంక్రాంతి పండుగను కుటుంబ సమేతంగా ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్రబాబు,డీన్ రామారావు, ప్రిన్సిపాల్స్ మల్లికార్జున, నజీర్,సునీత,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు, పాల్గొన్నారు.



## అనాథ పిల్లలకు అనిల్‌కుమార్ సాయం



చీరాల రూరల్, మేజర్ న్యూస్: మట్టుపల్లి అనిల్‌కుమార్ అనాథలకు తన వంతు సాయం అందజేయడం పలువురికి ఆదర్శప్రాయమని వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ కొనియాడారు. స్థానిక ఎన్ ఆర్ అండ్ పీఎం హైస్కూల్లో మంగళవారం అనిల్ కుమార్ ఆర్థిక సాయంతో కోటయ్య అనాథ శరణాలయంలోని పిల్లలకు, వృద్ధులకు దుప్పట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం అందజేస్తూనే ఉంటామని అన్నారు. అనంతరం మట్టుపల్లి అనిల్‌కుమార్‌ను వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చారుగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, గొడవర్తి సుధాకర్‌రావు, ఏవీ మురళి, కేవీ సుబ్బారావు, నారాయణ, మూర్తి, పూర్ణచంద్రరావు, బ్రహ్మానందం, చింతా రమేష్, బాలగంగాధర్‌రావు, వాకర్స్, ఆశ్రమ నిర్వాహకులు శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు

- రాష్ట్రానికి చంద్రబాబు పాలన అవసరం
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: పార్టీ కోసం పనిచేసిన వారికి తప్పకుండా తగిన గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని శేష మహల్ కాంప్లెక్స్ ప్రాంగణంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తో కలిసి సమావేశం నిర్వహించారు. టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూరించిన శంఖారావం బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేసినందుకు నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు పాలన ఎంతో అవసరమని ప్రజలు సైకిల్ పాలన కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రాబోయేది టిడిపి ప్రభుత్వం ఖాయమని. కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. బూత్ స్థాయిలో బాధ్యతలు తీసుకొని పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, సయ్యాద్ అమీర్ బాబు, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి,షేక్. గౌస్ బాషా, పందిటి హరీష్, ఓరుగంటి సుబ్బమ్మ, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, పువ్వాడి రామారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), ఆవుల రమణమ్మ,పిస్ రంతుల్లా, ఉప్పలపాటి హరిబాబు, మన్నే నరసింహులు, పాలపర్తి వెంకటేశ్వర్లు, అరెకొండ హరిప్రసాద్, ఖాజా రసూల్, హజరత్, మండ్ల రమణయ్య, శేషం మోషే, దంతుల శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## 'థ్యాంకు సిఎం' యాత్రను ప్రారంభించిన మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి థ్యాంక్యూ చెబుతూ జగనన్న రాష్ట్ర అభిమాన సంఘం వ్యవస్థాపకులు కావూరి జయకుమార్ యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ యాత్రను వైసీపి యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్రం మొత్తం 10 రోజులు, జిల్లాలో మొదలై బాపట్ల, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణ, విజయవాడ మీదగా స్వరాజ్యం మైదానానికి ఈనెల 19వ తేదీన చేరుకుంటుందని తెలియాజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వేముల శ్రీనివాసరావు, పార్టీ నేతలు ఉన్నారు.





## దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి : ఎమ్మెల్యే స్వామి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే దళితులకు సంక్షేమ పథకాలు, దళిత కాలనీల అభివృద్ధి జరిగిందని కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ నగర్లో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో దళిత విద్యార్థుల చదువు కొరకు గురుకుల పాఠశాల లోని జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూప్ సీట్లను పెంచింది గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాదా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలో 2000 సీట్లను రద్దుచేసి దళితులను విద్యకు దూరం చేసింది వైసిపి ప్రభుత్వం కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం దళితుల అభివృద్ధి కొరకు కృషి చేసే గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును దళిత ద్రోహి అనడం ఆశాస్పదంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో ఒక్క సింగరాయకొండ మండలంలోని సుమారు 55 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కి దక్కుతుందన్నారు. నాలుగున్నర వైసీపీ ప్రభుత్వ పాలనలో దళిత కాలనీలలో ఒక్క సిసి రోడ్ గానీ, నిర్మించిన దాఖలాలు లేవన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా దళితులను తెలుగుదేశం పార్టీ అభివృద్ధి పదంలో నడిపిందన్నారు. ప్రస్తుతం ఎస్సీ కార్పొరేషన్ నిధులను దుర్వినియోగం చేసి దగా చేసింది జగన్మోహన్‌రెడ్డి కాదని ప్రశ్నించారు. మాయమాటలతో మాటలతో మరల దగా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలను మోసం చేయలేరన్నారు. వెయ్యి రూపాయలు దాటితే ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందని ప్రకటనలు చేసిన ప్రభుత్వం 2000 రూపాయలు దాటినా వర్తించిన దాఖలాలు లేవన్నారు. ప్రజలను జగన్మోహన్ రెడ్డి మోసపూరిత మాటలతో మాయ చేశారని రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాన్ని ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధికమెజారిటీతో గెలుపొంది అధికారంలోనికి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, నాయకులు షేక్ సంధాని బాషా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోనపురెడ్డి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన జెడ్పీ కార్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు







### హాజరైన చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ఒంగోలు, మేజర్‌న్యూస్: నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం సభ్యులు, నాల్గవ తరగతి ఉద్యోగులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. సాంప్రదాయ బద్ధకంగా పొంగళ్ళు పెట్టి, ముగ్గులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దుల ఆటలతో కార్యాలయ ఆవరణ పండగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో చందు డాన్స్ అకాడమీ వారిచే ఏర్పాటు చేయబడిన నృత్య ప్రదర్శన అచ్యుత్ ఆర్కెస్ట్రా వారిచే ఏర్పాటు పాట కచ్చేరి, మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమములు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వెంకాయమ్మ మాట్లాడుచూ సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది, సిబ్బంది అందరూ ఒకే కుటుంబంగా ఏర్పడి పండగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి బి. జాలి రెడ్డి, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి సి.హెచ్ హనుమంతరావు, అకౌంట్స్ అధికారి వాకా శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె. విద్యా సాగర్ రెడ్డి, కార్య దర్శి యం. కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ యూనిట్ అధ్యక్షులు పిట్టు శ్రీనివాస రావు, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, స్టేట్ ఆడిట్ ఏఏవో రమేష్, కార్యాలయ పరిపాలనాధికారులు సత్యం రెడ్డి, విజయ లక్ష్మి, శ్రీమతి సుశీల, రహమాన్, రవి ప్రసాద్, ఒంగోలు పరిధిలో వున్న పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్-2 ద్వారా పేదలకు మెరుగైన వైద్యం

### జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సీతారామపురం గ్రామ సచివాలయం పరిధిలో స్థానిక కొష్టాలు సెంటర్లో గల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష పేస్ -2 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి సందర్శిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రతి పేదవానికి రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల



లక్ష్యమని, వైద్య శిబిరానికి హాజరైన ప్రజల ఆరోగ్య సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ క్యాంపులో ఏర్పాటు చేసిన అన్ని స్టాల్స్‌ను పరిశీలించారు రోగులకు వారి చేతుల మీదగా మందుల కిట్లు అందజేశారు మరియు రోగులకు వైద్య సేవలు అందుతున్న తీరును కొంతసేపు పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నకు ప్రజలందరి నుండి విశేష స్పందన వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంకు మద్దిపాడు మండల ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ ఆశాజ్యోతి, సీతారామపురం పంచాయతీ సెక్రెటరీ పి.శ్రీనివాసులు, స్పెషలిస్ట్ డాక్టర్స్ డాక్టర్ బి.రామాంజనేయులు, సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.సుజని, ప్రసూతి, స్త్రీల వ్యాధుల నిపుణులు డాక్టర్ పి.సుస్మిత వసంత్, సాధారణ వైద్యనిపుణులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డాక్టర్ ఆనందమోహన్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ జగదీష్‌బాబు, డాక్టర్ వినీల చౌదరి, వైద్య సిబ్బంది పీ.లలితమ్మ సిహెచ్ఓ, సూపర్వైజర్స్ కే.బాలకోటయ్య, ఏ.నాగరాజి, జయరాజు, హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాసరావు, దరియా, సురేష్ బాబు, ఫార్మసిస్ట్ శాంతిశ్రీ, హెల్త్ సెక్రటరీలు, యంయల్‌హెచ్‌పి, సిహెచ్‌ఓలు, ఎల్‌టి వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటరీస్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రగతి మోడల్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని ప్రగతి మోడల్ స్కూల్‌లో



సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల అకడమిక్ అడ్వైజరు ఎం.మల్లి ఖార్జునరావు పాల్గొని సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుప్రజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 12న చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఈ నెల 12వ తేది చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ రాఘవేంద్ర తెలియజేశారు. కావున సమావేశానికి ఎంపిటిసిలు, జడ్‌పిటిసి, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, కోఆప్షను సభ్యులు, మండలస్థాయి అధికారులందరూ వారి వారి శాఖల ప్రగతి నివేదికలతో పాటు సర్వసభ్య సమావేశానికి తప్పని సరిగా హాజరుకావాలసినదిగా ఎంపిడిఓ రాఘవేంద్ర ఒక ప్రకటనలో కోరారు.

## పంగనామాలతో మున్సిపల్ కార్మికుల నిరసన

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః కార్మికులకు పంగనామాలు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పంగనామాలు పెడుతున్నదని చీమకుర్తి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ధర్నాలో పంగనామాలు పెట్టుకొని మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. 15వ రోజు సమ్మెలో భాగంగా చీమకుర్తి మున్సిపల్ కార్మికులు ధర్నా చేసి పంగనా మాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూసపాటి వెంకట్రావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇట్టా నాగయ్య, పాలేటి ఏడుకొండలు, అత్యాల యేహాన్, పాటిబండ్ల పద్మ, తప్పెట నరసయ్య, చెన్నమ్మ, కోటేశ్వరి, కళ్యాణి, సురేఖ, సరిత, గోవిందు, రమణ, రామాంజి, వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికుల ఆందోళన

అద్దంకి, మేజర్ న్యూస్: ప్రిన్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా మంగళవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద లోపలికి ఎవరూ పోకుండా బైఠాయించి ఆందోళన చేశారు. 15వ రోజు జరిగిన ఈ కార్యక్రమానికి సిఐటియు, ఎఐటియుసి, ఆఫ్, బి ఎస్ పి పార్టీలు సంఘీభావం తెలిపాయి. కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ గత 15 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు. కార్మికుల వేతనాల పెంపు అంశాన్ని కనీసం పరిగణలోకి తీసుకోకపోవడం దారుణమన్నారు.



## సమ్మెలో ఉన్న కార్మికులతో చర్చించిన చీమకుర్తి మున్సిపల్ కమిషనర్

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః సమ్మెలో ఉన్న మున్సిపల్ కార్మికులతో మంగళవారం చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఈ నెల 6వ తేది రాష్ట్ర మంత్రులతో జరిగిన చర్చలలో అన్ని డిమాండ్లు ఒప్పుకున్నారని పనిలో చేరాలని కోరారు. ప్రధానమైన వేతనం పెంపులో ప్రభుత్వం ముందుకు రాలేదని, వేతనం పెంపు మళ్లీ చర్చిద్దాం అని చెప్పి వెళ్లిన మంత్రులు సమాధానం చెప్పలేదని, సమె కొనసాగుతుందని యూని యన్ నాయకులు కమిషనర్‌కు తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజరు పోతురాజు, శానిటరీ ఇన్‌స్పెక్టరు కరుణ, సిఐటియు నాయకులు పూసపాటి వెంకట్రావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇట్టా నాగయ్య, పద్మ, ఏడుకొండలు, యోహాను, నరసయ్య, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# భారతదేశస్థాయి టీ20 క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయం

## కొండమంజులూరులో జాతీయస్థాయి టీ20 క్రికెట్ పోటీలు ప్రారంభం







పంగులూరు, మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతమైన కొండ మంజులూరులో భారతదేశస్థాయి టీ20 క్రికెట్ పోటీలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. మండలంలోని కొండ మంజులూరు గ్రామంలో మంగళవారం పానెం హనిమిరెడ్డి భారతదేశ టి20 క్రికెట్ పోటీలు ప్రారంభించారు . క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అద్దంకి వైకాపా ఇంచార్జ్ హనిమిరెడ్డి హాజరై పోటీలను ప్రారంభించారు. కొండమంజులూరు క్రికెట్ క్లబ్ చైర్మన్ కరణం స్వామి, సెక్రటరీ వెంకన్న బాబు , జంపని రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హనిమిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి సందర్భంగా క్రీడలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత 29 సంవత్సరాల నుంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రికెట్ పోటీలో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. రాష్ట్రంలో అతిపెద్ద టోర్నమెంట్ కొండ మంజులూరు వంటి గ్రామాల్లో నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఎంతో వ్యయప్రయాసలతో టోర్నీని ఘనంగా నిర్వహిస్తున్న టోర్నీ చైర్మన్ కరణం స్వామి ని అభినందించారు. ఎంతో కృషి పట్టుదల సాహసం ఉంటేనే సాధ్యమని అన్నారు. క్రీడలకు నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, క్రీడలను ఎప్పుడూ రాజకీయాలకు ముడి పెట్ట వద్దని అన్నారు.ఆటల ఆరంభానికి ముందు కొంత సమయం చీర్ గర్ల్స్ చేసిన నృత్యాలు క్రీడాకారులను ప్రేక్షకులను అలరించాయి. టోర్నమెంట్ లో మొదటి మ్యాచ్ బుల్స్ ఒంగోలు, శ్రీకాకుళం జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన శ్రీకాకుళం జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి, 150 పరుగులు చేసింది .అనంతరం బ్యాటింగ్కు వచ్చిన ఒంగోలు బుల్స్ శ్రీకాకుళం నిర్దేశించిన లక్ష్యాన్ని 15 ఓవర్లలో ఒక వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఈ మ్యాచ్ లో ఒంగోలు జట్టుకు చెందిన జోష్, 49 బంతుల్లో 80 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర వహించి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కి ఎంపిక అయ్యాడు .ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ బీవీ కృష్ణారెడ్డి, మండల నాయకుడు స్వయంపు హనుమంతరావు, క్రికెట్ క్లబ్ సభ్యుడు వెంకన్న బాబు, జంపాని రవి, జంపాని రాజా, గ్రామ నాయకులు గ్రామ సర్పంచ్ సిహెచ్ ప్రభాకర్, నాయకులు గాదే బ్రహ్మారెడ్డి, గోపాల్ రెడ్డి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అద్దంకిలో ఘనంగా ఫాతిమా షేక్ జయంతి వేడుకలు

అద్దంకి, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఫాతిమా షేక్ 193వ జయంతి వేడుకలు అద్దంకిలో మంగళవారం ఘనంగా నిర్వ హించారు. సింగర కొండ రహదారిలోని చైతన్య బదిరుల పాఠశాలలో ప్రజా సంఘాలతో కలిసి ఫాతిమా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా అని, పూలే దంపతులను గ్రామం నుంచి వెలేసినప్పుడు వారికి తన గృహాన్ని నివాసం ఉండటానికి ఇచ్చిందన్నారు. అదేవిధంగా తన గృహం లోనే పాఠశాల నిర్వహించుటకు అనుమతి కూడా ఇచ్చిందన్నారు. అంతేకాకుండా పూలే దంపతులతో కలిసి సంఘసంస్కరణలోను సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొని అనేక రకాల సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కోశాధికారి చెన్నుపల్లి నాగేశ్వరరావు, జ్యోతి చంద్రమౌళి, అన్నమనేని వెంకటరావు, మన్నం త్రిమూర్తులు, దేవపాలన, చిన్ని మురళీకృష్ణ, కాసిం వలి, సంధి రెడ్డి శ్రీనివాసరావు, భువనేశ్వరి, మలాది శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, బుజ్జిబాబు, పాఠశాల నిర్వాహకురాలు పూనూరి ఆరోగ్యం, ప్రిన్సిపాల్ సురేంద్ర తదితరులున్నారు.



## చీమకుర్తిలో ఇవిఎం, వివిప్యాట్‌లపై అవగాహన

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయ కులతో చీమకుర్తి తహశీల్‌దారు కార్యాలయంలో సంతనూతలపాడు నియోజకవర్గ ఎలక్ట్రోరల్



రిజిష్ట్రేషన్ అధికారి యస్.వరకుమార్ సమా వేశం నిర్వహించారు. మంగళవారం చీమకుర్తి తహశీల్‌దారు కార్యాలయంలో సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరించారు. ఇప్పటి వరకు వచ్చిన ఓటర్ల చేర్పులు, తొలగింపులు మరియు సవరణల గురించి వివరించారు. అధే విధంగా ఇవిఎం., వివిప్యాట్‌లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తహశీల్‌దార్లు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరపాలెం హైస్కూల్‌లో 'ఇంగ్లీషు కార్నివాల్' కార్యక్రమం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః మండలంలోని దేవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇంగ్లీషు కార్నివాల్ సందర్భంగా ఆంగ్లానికి సంబందించిన వివిధ రకాల నమూనాలను విద్యార్థులచే చేయించి ప్రదర్శించడమైనది. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తయారుచేసిన ఆంగ్ల నమూనాలను తిలకించడమైనది, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు పి.భాస్కర శాస్త్రి మాట్లాడుతూ ఆంగ్ల భాష యెక్క ప్రాముఖ్యతను మరియు దాని విశిష్టతను గురించి తెలియజేశారు. ఆంగ్ల నమూనాలు తయారు చేయటలో సహకరించిన పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులైన ఎన్.యామిని, ఎన్.ఎల్.శివపార్వతిని వి.రాంబాబు ఘనంగా సన్మానించటం జరిగింది. ఉత్తమ నమూనాలు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదిలుగా మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, ఎంఇఓ శివాజీ, ప్రదానోపాద్యాయులు పి.సుబ్బారావు, జడ్‌పిహెచ్‌ఎస్ బొద్దికూరపాడు, రాంబాబు, జడ్‌పిహెచ్‌యస్ పల్లామల్లి, మరియు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఐదోవ వార్షికోత్సవ పాదయాత్ర

చీరాల, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ప్రజా సంకల్ప యాత్ర పూర్తి చేసకుని ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వార్షికోత్సవ వేడకను ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద మంగళశారం పట్టణ వైసీపీ అధ్యక్షుడు కోంద్రు బాబ్జి నియోజక నాయకులతో కలిసి కేక్‌ను కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ



సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో జగనన్న ప్రజలకు ఇచ్చిన హామీలను వీలైనంత వరకు తూచా తప్పక పాటించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గవిని శ్రీనివాసరావు, బొనిగల జైసన్ బాబు, ఆసాది అంకాలరెడ్డి, బొడ్డు సుబ్బారావు, శిఖా సురేష్, బండారు శివపార్వతి, చిలుకోటి శ్రీనివాసరావు, దాసరి శ్రీకాంత్, జగ్గారావు, ఆవుల అశోక్, గుంటూరు ప్రభాకర్, బత్తుల అనిల్, కంపా అరుణ్, అప్పల శ్రీనివాసరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, షేక్ సుభాని, కోలా శివకృష్ణ, షేక్ మహమూద్, షేక్ కబీర్, మస్తాన్, బోయిన కేశవులు, వాసిమళ్ళ వాసు, మల్లి రామకృష్ణ, తలకాలయ సుధీర్, సాయిలు, వాసుదేవరావు, మామిడాల సుబ్బారావు, శీలం వెంకటేశ్వరమ్మ, డొక్కా ప్రవీణ్, బట్టు పోతురాజు, తేళ్ళ ప్రశాంత్ రాజు తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శిరిడి సాయి బాబా దేవస్థానం నందు ధనుర్మాసము సందర్భముగా శ్రీ గోదా రంగనాయక స్వామి వారికి నిత్యము తిరుప్పావై, విష్ణు సహస్రనామ పారాయణం కార్యక్రమం జరుగుచున్నది. 24వ రోజున శ్రీ స్వామి వారికి భక్తులు దీపోత్సవం నిర్వహించినారు. శ్రీకృష్ణ భగవానుని చుట్టూ దీపములతో అలంకరించి పూలతో స్వామివారికి విశేష పూజలు, భజనలు నిర్వహించి, మంగళ హారతులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కోలాట భజనలతో స్వామివారిని సేవించడం జరిగింది. అనంతరం వేద ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వినియోగములు ఆలయ పూజారులు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సాయి మహిళా సేవా బృందం సభ్యులు, ఆలయ కార్యవర్గ సభ్యులు నిర్వహించారు.

## 104 వాహనాల్లో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎఇయంయస్ 104 వాహనాలలో డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు యువతకు ఉద్యోగ అవ కాశాలు, దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 20వ తేది, దరఖాస్తులను ఏరియా హాస్పటల్ చీరాల నందు స్వీకరిస్తారన్నారు. ప్రతి రోజు ఉదయం 09.30 గంటల నుంచి సాయంకాలం 5గంటల వరకు అభ్యర్థులు తమ బయోడేటా ఫామ్, ఒరిజినల్, జెరాక్స్ సెర్టిఫికేట్‌లు, బ్యాంక్ అకౌంట్, ఆధార్, 4 ఫోటోలుతో హాజరు కావలెను. అర్హతలు డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు డిగ్రీ, కంప్యూటర్ నాలెడ్జ్ డ్రైవర్‌కి 10 పాస్, హెవీ లైసెన్స్ కావలెను, పని చేయు ప్రదేశం బాపట్ల జిల్లా. అరబిందో ఇయంయస్‌లో అరబిందో ఇయంయస్‌లో ఉద్యోగాల కోసం ఎఇయంయస్ పేరును దుర్వినియోగం చేసే కొంతమంది వ్యక్తులు, ఏజెన్సీల పట్ల జాగ్రత్తగా ఉండండి. మా ఎంపిక ప్రక్రియలో అభ్యర్థులను రిక్రూట్ చేయడానికి మేము ఎటువంటి నగదు చెల్లింపులు తీసుకోము. మీరు అలాంటి రిక్రూట్‌మెంట్ లేదా ఉద్యోగానికి సంబంధించిన ఏదైనా సమాచారాన్ని కలిగి ఉంటే, దయచేసి ఈ మెయిల్‌కు పంపగలరు. hr@aurobindoems.com, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జోనల్ మేనేజర్ పిర్ల శివ రాకేష్ పేర్కొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



కనిగిరి, మేజర్‌న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఒక వరమని యంపిపి దంతులూరి ప్రకాశం, జడ్పిటీసి మడతల కస్తూరిరెడ్డి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్-2 కార్యక్రమం వంగపాడు సచివాలయం నందు మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ గ్రామాల్లోనే పేదలకు వైద్య పరీక్షలు చేసి జబ్బులను గుర్తించి కార్పొరేట్ వైద్యశాలల్లో ప్రభుత్వం ఉచితంగా చికిత్స చేయించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సమతా సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎఓ ఫ్రాన్సిస్ బాబు, సేవాదళ్ అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు సిద్దా రెడ్డి, కదిరి రమణయ్య, పాశం కొండయ్య, రావులపల్లి తిరుపతయ్య, నరాల వెంకట రెడ్డి, డాక్టర్‌లు, ఆరోగ్య సిబ్బంది, పంచాయతి కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి రావటం అసాధ్యం

- నమ్మకానికి ప్రతిరూపం జగనన్న
- కొండపి సమన్వయకర్త మంత్రి సురేష్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నమ్మకానికి ప్రతిరూపం సీఎం జగనన్న అని, మళ్ళీ ఆయనే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒంగోలులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం కల అని, ఆ పార్టీకి అనుకూలంగా ఎంతమంది ఎన్ని జాకీలు పెట్టి లేపినా నిలబడే పరిస్థితి లేదన్నారు. ప్రజాసంకల్పయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల ఆకాంక్ష తెలుసుకున్న జగనన్న అధికారంలోకి రాగానే 99 శాతం హామీలు నెరవేర్చిన నిబద్ధత ఉన్న నాయకుడని చెప్పారు. రాష్ట్రంలో ఎంతమంది పాదయాత్ర చేసినా జగనన్న చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. సామాజిక న్యాయం సామాజిక బాధ్యత చెప్పటం కాదు చేసి చూపిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రజలు అనుభవించిన ఫలాలే మళ్ళీ జగనన్నను అధికారం లోకి తెస్తాయని చెప్పారు. ఇటీవల



చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టుపై చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తాను అధికారంలోకి వచ్చి ఉంటే ఆరు నెలల్లో పూర్తి చేసేవాడినని చెప్పడం హాస్యాస్పదమన్నారు. 2014 నుంచి 2019 వరకు వెలిగొండకు చంద్రబాబు ఏం చేశారో ప్రజలకు తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల నాయకులు పాల్గొన్నారు.

## షోకాజ్ నోటీసులు, టెర్మినేషన్ ఆర్డర్స్ తో బెదిరింపులు సమంజసం కాదు

బాపట్ల,మేజర్‌న్యూస్: 2023 డిసెంబర్ 20 నుండి మొదలైన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిభిరం నిన్నటికి 21 వరోజు కు చేరుకొంది.రాష్ట్ర జెయేసి కమిటి పిలుపు మేరకు డియిఒ/ఏపిసి కార్యాలయాల వద్ద నిరసన తెలియజేచారు.ఈ సందర్భంగా బాపట్ల జిల్లా సమగ్ర శిక్షలోని పలు విభాగలకు చెందిన ఉద్యోగులు సమ్మె శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ గడిచిన 21 రోజుల నుండి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయకపోగా, షోకాజ్ నోటీసులు, టెర్మినెషన్ ఆర్డర్స్ తో బెదిరింపు చర్యలు చెయ్యటం సమంజసం కాదని,ఇలాంటి బెదిరింపు చర్యలు వెనక్కి తీసుకోకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వ అధికారులను తెలియజేసారు గతంలో పాదయాత్రలో చాలీ చాలని జీతాలతో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, అందరికి ఉద్యోగ భద్రత కల్పించి తమకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. లేనియడల రానున్న 2024 ఎన్నికల్లో ప్రభుత్వ నిర్మాణంలో సగభాగమైన మేము కూడా తగిన న్యాయం చేస్తామని,



అప్పటివరకు ఉద్యోగులు అందరు కూడా సమస్యల సాధన కొరకు ఐకమత్యంతో పోరాడాలని తెలియజేసారు.ప్రభుత్వం బెదిరింపులుకు పోకుండా చర్చలకు పిలిచి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.తామంతా ఉన్నత చదువులు చదువుకొన్నామని తమ సమస్యలకు వెంటనే పరిష్కారం మార్గం చూపి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సమగ్ర శిక్షలోని వివిధ విభాగలకు చెందిన ఉద్యోగులైన సాయికుమార్, అశోక్,రమేష్,,మోహనరావు, రాజేష్, వీరయ్య,సుధా రాణి తదితరులు పాల్గొన్నారని బాపట్ల జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ప్రతినిధి జి.రమేష్ తెలియజేశారు.

## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలోని యాడిక సుబ్బారెడ్డి సిమెంట్ ఇటుకల తయారీ వద్ద ఎపి27బియు5363 నెంబర్ కలిగిన లోడు టిప్పర్ వేగంగా వచ్చి మోటార్ సైకిల్ నెంబరు ఎపి40ఎక్యూ6661 మోటార్ సైకిల్‌ను గుద్దడం వల్ల మోటార్ సైకిల్ టిప్పర్ కింద ఈడ్చుకుంటూ, టిప్పర్ టైర్స్ తొక్కడం వలన మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తి పగడాల రామకృష్ణ (25), తండ్రీ శ్రీను, బోట్ల పాలెం గ్రామం, దర్శి మండలం అక్కడిక్కడే చనిపోయినాడు. మోటార్ సైకిల్ వెనుక కూర్చున్న వ్యక్తి పోలంరెడ్డి హర్ష వర్ధన్ రెడ్డికి గాయాలు అయ్యాయి. స్థానిక ఎస్ఐ వైవి రమణయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆనాటి ప్రజా సంకల్ప యాత్ర మూలం నేటి జగనన్న సువర్ణ పాలన: కోన

బాపట్లటౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రథం బజార్ సెంటర్ నందు బాపట్ల పట్టణ వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిర్వహించిన ప్రజాసంకల్పయాత్ర నిన్నటికి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల నియోజకవర్గ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు కోన రఘుపతి ముఖ్య అతిథిగా కేక్ కట్ చేసి నాయకులు అభిమానులు అందరికీ పంచారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ 3648 కిలోమీటర్లు 2516 గ్రామాలు 341 రోజులు 134 నియోజకవర్గాలు 124 బహిరంగ సభలు 55 ఆత్మీయ సమావేశాలు నిర్వహించిన ఏకైక నాయకుడు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని నాటి ప్రజాసంకల్పయాత్ర నేటి సువర్ణ పాలన మూలం





ఈరోజు పురస్కరించుకొని పండుగ వాతావరణంలో చేసుకోవటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, పుష్పరాజ్యం, ఆదిలక్ష్మి, మహిళా నాయకురాలు, బీసీ నాయకులు ఎస్సీ నాయకులు పెద్ద ఎత్తులో పాల్గొని జయప్రదం చేశారు.

## గరికపాటిని కలిసిన మండల టిడిపి శ్రేణులు



దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ను దొనకొండ మండల టిడిపి నాయకులు మంగళవారం దర్శిలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కలిసిన వారిలో కామేపల్లి చెంచయ్య, తాండ్ర వెంకటేశ్వర్లు, దుగ్గంపూడి కోటేశ్వరరావు, విప్పర్ల శేషు, తోట కోటేశ్వరరావు, వైకే చౌదరి, వల్లపునేని ఆది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు బాజి జన్మదిన వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం షాదీఖానాలో తెలుగు దేశం పార్టీ కర్లపాలెం-2 ఎంపీటీసీ ,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బాజి హయాంలో తన సెగ్మెంట్ ను ఎంతో అభివృద్ధి పథంలో నడిపారన్నారు.బాజి సేవలు గ్రామ ప్రజలకు మరెంతో అవసరమని ,అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజలలో మంచి స్థానం సంపాదించిన బాజి మరిన్ని పదవులు పొందాలని ఆశిస్తున్నానన్నారు.పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వై భూపతిరావు ,నక్కల వెంకటస్వామి ,దాస్ ,ఉప సర్పంచ్



పఠాన్ అహ్మద్ బాష ,అట్ల బాలజిరెడ్డి ,బొద్దుకురి విజయ ,కోమట్ల కృష్ణచలపతిరెడ్డి ,రామరాజు ,దయాబాబు తదితరులు ఉన్నారు.

## గణపవరంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: అయోధ్య శ్రీరామ ఆలయం నుండి తెచ్చిన అక్షింతలను మండలంలోని త్రిపురాంతకం గణపవరం గ్రామాల్లో రెండు రోజులపాటు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీరామ భక్తులు మేళ తాళాలతో ప్రతి ఇంటికి వెళ్లి అక్షింతలను అయోధ్యలో నిర్మిస్తున్న రామాలయ మందిర ఫోటోలను జైశ్రీరామ్ అంటూ భక్తి పారవశ్యమైన నినాదాలతోఅందజేశారు అక్షింతలు అంద చేసేందుకు వెళ్లిన శ్రీరామ భక్తులకు గ్రామంలోని భక్తులు ప్రతి ఒక్కరూ కర్పూరం హారతులతో స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి అక్షింతలు అందజేసి అవి పూజా గదిలో పెట్టుకోవాలని శ్రీరామ నామాన్ని ప్రతిరోజు స్మరించాలని కోరుతూశ్రీ రామభక్తు బృందం అక్షింతలు తీసుకుంటున్న భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని యువకులంతా భక్తి భావంతో జైశ్రీరామ్ అంటూ వీధుల్లో నినాదాలు చేశారు ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్తు ప్రతినిధులు చీతిరాల గురుస్వామి. సముద్రాల బాలు సాయిరాం వెంకటేష్



రాముడు, చల్ల వెంకటేశ్వర రెడ్డి, భవనం వెంకట రామిరెడ్డి, ఓర్సు బ్రహ్మయ్య, గంటా వెంకటరామిరెడ్డి, గ్రామంలోని శ్రీరామ భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాలతో అక్షంతలు పంపిణ చేశారు.

## అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ విద్యాధరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి మంగళవారం అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. అంగన్వాడి సిబ్బంది సమ్మెలో ఉన్న విషయం తెలిసిందే. దీంతో అంగన్వాడీల నిర్వహణ బాధ్యతలను గ్రామ సచివాలయ సిబ్బంది చూస్తున్నారు. సచివాలయాల సిబ్బంది అంగన్వాడీలను ఎలా నిర్వహిస్తున్నారు పరిశీలించడానికి ఆమె ఉలవపాడులోని 3 అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. స్థానిక వడ్డీ పాలెంలోని ప్రతిపాదిత ఐదు పోలింగ్ స్టేషన్లను కూడా పరిశీలించారు. అలాగే ఉలవపాడులోని 1,2 సచివాలయాలను తనిఖీ చేశారు. ఆమె వెంట తహశీల్దార్ ఆర్.బ్రహ్మయ్య, డిప్యూటీ తహశీల్దార్ వీరయ్య ఉన్నారు.

## రవీంద్ర భారతి స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని రవీంద్రభారతి హైస్కూల్లో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ టి.సాత్విక్ రాజ్, ప్రిన్సిపాల్ టి.లక్ష్మి రాజ్, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ పిహెచ్‌జి కృష్ణంరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు. భోగిమంటలు, భోగిపళ్లు, బొమ్మల కొలువు, పొంగలి, పిండి వంటల స్టాల్, పల్లెటూరి వాతావరణం సెట్టింగ్, హరిదాసులు, ఇలా సంక్రాంతి మొత్తం రవీంద్ర భారతిలోనే కొలువైంది. పిల్లలు సాంప్రదాయ వస్త్రధారణలు ఎంతో ఆకట్టుకున్నాయి. పిల్లలు సంక్రాంతి వచ్చింది, గొబ్బియ్యల్లో గొబ్బియ్యల్లో, సందళ్లే సందళ్లే మొదలైన పాటలకు ప్రదర్శించిన నృత్యరూపకాలు అందరిని అలరించాయి.

**సాయి బాలాజీ మోడల్ స్కూల్లో ....**



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సాయి బాలాజీ మోడల్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లెంచర్ల కృష్ణ ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.



# నేటితో ప్రజాసంకల్ప పాదయాత్ర ఐదేళ్లు పూర్తి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టకు ముందు ప్రజా సంకల్ప పాద యాత్ర 2024 జనవరి9వ తేదీకి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వైకాపా మండల పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలి రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తాటి పర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు మన గ్రోమోర్ సెంటర్ ఆవరణలో నాయకుల కార్యకర్తల తో ఆనందో త్సాహాలతో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయం వద్ద గల దివం గత మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి మండల నాయకుల కార్యకర్తలతో ఘన నివాళులర్పించారు. అనంతరం మండల పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి మాట్లాడు తూదివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు తగిన విధంగా ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటి ద్వారా కార్యక్రమాలు విజయ వంతం చేశారని పోలి రెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం ద్వారా అమ్మఒడి రైతు భరోసా జగనన్న చేయూత నాడు-నేడు ద్వారా నూతన పాఠశాలల భవనాల నిర్మాణము తదితర కార్యక్రమాలను చేపట్టి ప్రజా సంక్షేమం కోరిన యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే నని పోలి రెడ్డి కొనియాడారు. ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసు కోవాలని అందుకు ఎర్రగొండ పాలెం నియోజక వర్గంలో వైకాపా అభ్యర్థిగా పోటీ చేయనున్న తాటిపర్తి చంద్రశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పోలిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు చల్ల ఎల్లారెడ్డి సొసైటీ ప్రెసిడెంట్ దగ్గుల వేణుగోపాల్ రెడ్డి, ఉభయ దేవాలయాల మాజీ అధ్యక్షులు పబ్బిశెట్టి పద్మజా మల్లికార్జునరావు, జిల్లా మహిళా జాయింట్ సెక్రెటరీ పల్లె సరళ కుమారి, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు భవనం వెంకట కాశిరెడ్డి, కొత్త అన్నసముద్రం సర్పంచ్ కంచుపాటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పాత కోటి వెంకటేశ్వర్లు, రాజారావు, సచివాలయ కన్వీనర్లు అంజిరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, దేశ రెడ్డి సుబ్బారెడ్డి, నారా యణరెడ్డి, సాంబిరెడ్డి, ముసలారెడ్డి, బాలు, బొమ్మ వెంకటేశ్వర్లు, వేముల గురుమూర్తి, పల్లె కన్నా పోలరాజు తది తరులు పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేశారు.

## బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌ను కలిసిన గుడ్ హెల్ప్ రమేష్ బాబు



కనిగిరి, మేజర్‌న్యూస్: బాలల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వము, స్వచ్ఛంద సంస్థల పాత్ర పై పారా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేశలి అప్పారావును మంగళవారం విజయవాడలో పారా లీగల్ వాలంటీర్, ఎస్‌బిసిసి సెల్ జిల్లా సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు కలసి బాలల హక్కుల పరిరక్షణ పై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలే దేశ సంపదని బాల్య వివాహాలు,బాలల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై హింస వంటి సమస్య లేని బాలల స్నేహ పూర్వక సమాజానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసరి అప్పారావు సూచించారు.18 సంవత్సరాల లోపు అన్న వారందరూ బాలలేనని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడడమే బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ యొక్క లక్ష్యమని అన్నారు. బాలలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న కమిషన్‌కి తెలియపరిచినట్లయితే వెంటనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కృషి చేస్తున్న గుడ్ హెల్ప్ ఫౌండేషన్ అభినందించారు.

## గర్భవతులకు వైద్య పరీక్షలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి ఆరోగ్య సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం కింద గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించామని కొత్తపట్నం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ వైష్ణవి తెలిపారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 48 మంది గర్భవతులు వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వైష్ణవి మాట్లాడుతూ గతంలో ఇలాంటి వసతులు వైద్యశాలలో ఉండేవి కావని సిఎం జగన్ పేదలను దృష్టిలో పెట్టుకొని వైద్య రంగాన్ని అభివృద్ధి చేశారన్నారు. ప్రస్తుతం 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డాక్టర్ రత్న దీపిక గర్భవతులకు వైద్య సలహాలు అందించారు. ఈ గర్భవతులు కు సి హెచ్ ఓ ఓంకార్ ఉచిత బోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో యుడిసి శరతకుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పలకు అన్నదానం మంచి సంప్రదాయం





పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నడిబొడ్డున వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం కొనసాగించడం మంచి సంప్రదాయం అని మిరియం రామారావు అన్నారు. మాలలు ధరించిన స్వాములకు ప్రతి ఏడాది నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది మంగళవారం అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాలలు ధరించిన స్వాములకు మిరియం రామారావు - పార్వతి కుమారుడు వెంకట కిషోర్ బాబు - మానస, విఆర్ వెంకట కిరణ్ కుమార్, వెంకట జయకృష్ణ అన్నదానం చేశారు. ముందుగా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం నిర్వహించడం పట్ల దంపతులను అభినందించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో మిరియం పరమేశ్వర రావు, చిన్నమ్మి, అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గుత్తి వెంకటరాజా, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, రాచూరి సురేష్, మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు.

# అవసరంలేని ఎరువు కట్టలు రైతు భరోసా కేంద్రాలకు సరఫరా సరికాదు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తున్నామని ప్రకటన చేయడం వేదికలపై గొప్పగా చెప్పుకోవడం ప్రకటనకు తగిన విధంగా రైతుకు సహకరించడం లేదని అందుకు నిదర్శనం రబీ సీజన్లో అవసరం లేని ఎరువు కట్టలు రైతు భరోసా కేంద్రాల నుండి రైతులచే కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించినట్లు రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ శాఖ సిబ్బంది, మండల రైతులు విమర్శలు చేస్తున్నారు. నాగా ర్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో ప్రస్తుతం అవసరంలేని పొటాషియం ను రైతులచే కొను గోలు చేయించాలని జిల్లా అధికారులు పెట్టుబడిదారీ వర్గాలైన కార్పొరేట్ సంస్థలకు చెందిన డీలర్లకు ఎ రువు కట్టలు విక్రయించే విధంగా చేస్తే అవసరం లేని ఎరువు కట్టలను రైతు లుఎలా కొనుగోలు చేస్తారని మండల రైతులు విమర్శిస్తున్నారు. అన్నదాతను ఆదుకోవా లంటే ఎరువుల ధరలను అధిక ధరలకు విక్రయించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంబం ధిత అధి కారులతో చర్యలు చేపట్టి అన్నదాతను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా ధరల నియంత్రణ చేసి ఏ సీజన్లో అవసరమైన మందులు ఆక్సిజన్ లో సరఫరా చేసి రైతన్నలు కొను గోలు చేసే విధంగా ప్రభుత్వము వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని అన్ని వ్యాపార దుకా ణాలపై దృష్టి సారించి అవసరమైన మందులు సరఫరా చేసి రైతన్నకు అందుబాటులో ఉండే విధంగా చేయా లని మండల రైతులు రైతు భరోసా కేంద్రాల్లో ఉండే వ్యవసాయ శాఖ సిబ్బంది కోరుతూ ఉన్నారు.

## ఈరన్నను, యాదగిరిని కలిసిన దూదేకుల బాదుల్లా



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా నంద్యాల జిల్లా బనగా నపల్లె నియోజకవర్గ కార్యాలయంలో అసెంబ్లీ కో కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షు రాలు బైరెడ్డి శబరిమ యాత్ర వచ్చినది కర్ణాటక రాజ్యసభ మెంబర్ కబాడీ ఈరన్నబనగానపల్లె మండలం అధ్యక్షుడు యాదగిరి ని ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గిద్దలూరు మండలం లోని ముళ్లపాడు గ్రామానికి చెందిన దూదేకుల బాదుల్లా మర్యాదపూర్వ కంగా కలిశారు.